# రాయల్ పోస్ట్

సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక



rculated to Hyderabad, Ranga Reddy, Yadadri Bhuvanagiri, Medchal, Warangal, Suryapet, Manchirial, Nalgonda, Nizambad, Jangaon

ప్రచురణ : హైదరాబాద్ | శుక్రవారం,డిసెంబర్19,2025 | సంపుటి : 15 | సంచిక : 231 | పేజీలు : 8 | వెల : 2 రూ


## 87 నియోజకవర్గాల్లో
# కాంగ్రెస్‌కే అధిక్యత

- పంచాయతీల్లో కాంగ్రెస్‌కు 66 శాతం సీట్లు వచ్చాయి
- బీఆర్ఎస్ ఆరు, బీజేపీ ఒక నియోజక వర్గానికే పరిమితం
- బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోటీచేసినా 33 శాతం సీట్లే
- కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నప్పుడే ఓడించాను
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 18:** మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన ఫలితాలు సాధించిందని, ఇవే ఫలితాలు 2029 అసెంబ్లీ ఎన్నికల్లో పునరావృతమవుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలోని 94 శాసనసభా నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగితే 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అధిక్యత సాధించింద న్నారు. ఇక బీఆర్ఎస్ ఆరు నియోజకవర్గాలు (జనగాం, సిద్దిపేట, సిరిసిల్ల, సిర్పూర్ కాగజ్‌నగర్, దుబ్బాక, హుజూరాబాద్), బీజేపీ ఒక నియోజకవర్గంలో (ముథోల్) ఎక్కువగా సర్పంచ్ స్థానాలను ల్లో విజయం సాధించాయని సీఎం పేర్కొన్నారు.రాష్ట్రంలోని 12,728 గ్రామాలకు గాను 12,702 గ్రామాల్లో ఎన్నికలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ 66 శాతం సీట్లను గెలుచుకుందన్నారు.



తాము అధికారంలోకి వచ్చాక రెండేళ్ల తర్వా త ప్రజల వద్దకు వెళ్లితే సంపూర్ణమైన విశ్వా సం ప్రకటించారని, ఇది ప్రజాపాలనపై ప్రజ లు ఇచ్చిన తీర్పు అని చెప్పారు. గజ్వేల్ ని యోజకవర్గ ప్రజలు కేసీఆర్‌ను తిరస్కరించారని, అక్కడ కాంగ్రెస్ పార్టీనే మెజార్టీ స్థానా లు గెలుచుకున్నదని సీఎం పేర్కొన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు అభినందనలు, కాంగ్రెస్‌ను ఆశీర్వ దించిన ప్రజలకు కృతజ్ఞతలు అని అన్నా రు. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు.



## భారత్-ఒమన్ మధ్య కీలక సమగ్ర ఆర్థిక
# భాగస్వామ్య ఒప్పందం

- ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను ప్రదానం చేసిన సుల్తాన్
- రెండు రోజుల క్రితం ఇథియోపియా నుంచి కూడా అత్యున్నత గౌరవం
- ఇరు దేశాల 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా ఈ పర్యటన

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. ఒమన్ పర్యటనలో ఉన్న ఆయనకు ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను సుల్తాన్ హైథమ్ బిన్ తారిక్ గురువారం ప్రదానం చేశారు. గతంలో క్వీన్ ఎలిజబెత్, నెల్సన్ మండేలా వంటి ప్రపంచ ప్రఖ్యాత నేతలకు మాత్రమే ఈ పురస్కారం దక్కింది. రెండు రోజుల క్రితమే ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న మోదీకి ఇది 29వ అంతర్జాతీయ గౌరవం కావడం విశేషం.అంతకుముందు, ప్రధాని మోదీ, ఒమన్ సుల్తాన్ హైథమ్ మధ్య మస్కట్‌లోని అల్ బరకా ప్యాలెస్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (%జజ్ఞూూ%) కుదరడాన్ని ఇరువురు నేతలు ఒక కీలక మైలురాయిగా అభివర్ణించారు.

## 171 దేశాల పౌరులకు భారత్
# ఈ-వీసా సౌకర్యం

- దేశంలో పర్యాటక అభివృద్ధికి వేల కోట్లు
- స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద రూ. 2,208 కోట్లు కేటాయింపు
- పర్యాటక ప్రచారం కోసం 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా' డిజిటల్ పోర్టల్



భారత్‌లో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా 171 దేశాల పౌరులకు 9 ఉప కేటగిరీల కింద ఈ-వీసా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు వెల్లడించింది. దేశంలోని 31 అంతర్జాతీయ విమానాశ్రయాలు, 6 ప్రధాన ఓడరేవుల ద్వారా ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గురువారం రాజ్యసభకు తెలిపారుఒక లిఖితపూర్వక సమాధానంలో ఆయన మాట్లాడుతూ.. పర్యాటక మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "స్వదేశ్ దర్శన్ 2.0" పథకం కింద 53 ప్రాజెక్టుల కోసం రూ. 2,208.27 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

## భవిష్యత్తు గెలుపుకు భువనగిరి ఖిల్లా
# పునాది కావాలి

### బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు


- అధికార పార్టీకి ఎదురొడ్డి నిలబడ్డ బీఆర్ఎస్ సైనికులు తల్లి పాలిచ్చే బర్రెను వదిలి...తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్లుంది కాంగ్రెస్ పాలన
- ప్రజాబలంతో పంచాయతీ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన అభినందనలు
- గ్రామ సర్పంచులు సన్మాన సభలో
- జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి



2

**యాదాద్రి భువనగిరి : డిసెంబర్ 17**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేటీఆర్ మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు స్పష్టం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యుల అభినందన సభలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు.



## కాలుష్యంపై ఢిల్లీ
# ఉక్కుపాదం

- నేటి నుంచి కొత్త నిబంధనలు
- ఢిల్లీలోకి బీఎస్-6 ఇంజిన్ లేని వాహనాల ప్రవేశంపై నిషేధం
- పీయూసీ సర్టిఫికెట్ లేని వాహనాలకు పెట్రోల్ నిలిపివేత

**న్యూఢీల్లీ,డిసెంబర్18,**

దేశ రాజధాని ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) స్టేజ్-4 ఆంక్షల్లో భాగంగా బీఎస్-6 ప్రమాణాలు లేని ఇంజిన్ వాహనాలు గురువారం నుంచి ఢిల్లీలోకి ప్రవేశించకుండా నిషేధం విధించింది.

## నాంపల్లి కోర్టుకు హాజరైన మంత్రి సీతక్క

- గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు
- కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చాలని 2021లో ధర్నా
- సీతక్కతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా హాజరు



**హైదరాబాద్,డిసెంబర్18,(**

తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈరోజు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు విచారణలో భాగంగా ఆమెతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా కోర్టు ఎదుట హాజరయ్యారు.2021లో కరోనా మహమ్మారి తీవ్రంగా ఉన్న సమయంలో, కోవిడ్ చికిత్సను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సీతక్క, అప్పటి ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు.కరోనా రోగులకు ఉచిత అంబులెన్స్ సేవలు అందించాలని, వ్యాధితో మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం చేయాలని వారు అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలకు నిబంధనల
# సడలింపు

- ఐదేళ్లకు ఒకసారి ఫైర్ ఎన్‌వోసీ సరిపోతుంది
- ఇకపై పదేళ్లకు ఒకసారి స్కూల్స్ రెన్యూవల్
- పాదయాత్ర హామీని నెరవేర్చిన మంత్రి లోకేశ్

**అమరావతి,డిసెంబర్18,**

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రైవేట్ విద్యాసంస్థలకు కూటమి ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన కఠిన నిబంధనలను సడలిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా, ఏటా ఫైర్ సేఫ్టీ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలన్న నిబంధనను సవరిస్తూ విద్యాశాఖ జీవో విడుదల చేసింది.

# ఏపీలో జనాభా సంక్షోభం

- రెండో బిడ్డను కంటే ప్రోత్సాహకాలు ఇచ్చే యోచన!
- సంతాన సాఫల్యత పెంచేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ కాలేజీల ఏర్పాటు
- జనాభా నియంత్రణ నుంచి జనాభా సుస్థిరత వైపు ప్రభుత్వ పాలసీ మార్పు



**అమరావతి,డిసెంబర్18,**

ఆంధ్రప్రదేశ్‌లో జనాభా సంక్షోభం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటుఆందోళనకరంగా పడిపోవడంతో, భవిష్యత్తులో తలెత్తే తీవ్ర పరిణామాలను నివారించేందుకు ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్రాన్స్, హంగేరీ వంటి దేశాల్లో అమలు చేస్తున్న తరహాలో 'రెండో బిడ్డను కనేవారికి' ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.గురువారం అమరావతిలో జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో ఈ ఆందోళనకరమైన గణాంకాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ బయటపెట్టారు.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం,డిసెంబర్19,2025

# డ్రైనేజ్ సమస్యను గాలికి వదిలేసిన శంకర్ పల్లి మునిసిపల్ అధికారులు




**- క్రిస్టల్ కాలనీలోని సమస్యల గురించి విన్నవించి రెండు నెలలు గడిచిన స్పందన శూన్యం...**

**- కాలనీవాసులు, విద్యార్థులు ముక్కు మూసుకోని మురుగు నీటిలో నడుస్తున్న వైనం...**

రాయల్ పోస్ట్ న్యూస్ శంకర్ పల్లిబీ డిసెంబర్ 18.

శంకర్ పల్లి మున్సిపాలిటీ లోని క్రిస్టల్ టౌన్షిప్ లో డ్రైనేజ్ పైప్ లైన్లు పగిలి మురుగునీరు నిత్యం రోడ్ల పైన ప్రవహిస్తూ దుర్గంధాన్ని వెదజల్లడం జరుగుతున్నది. దీంతో కాలనీలో దోమలు,ఈగలు పెరిగి కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారు.కాలనీలో నూతన డ్రైనేజీ పైపులైన్ల ఏర్పాటు,మరియు సిసి రోడ్ల నిర్మాణం గురించి గత అక్టోబర్ మాసంలో కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ యోగేష్ కుమార్ కలిసి కాలనీలోని పలు సమస్యల గురించి విన్నవించి వినతిపత్రం ఇచ్చిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదనీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే అంశంపై మునిసిపల్ కమిషనర్ కు కాలనీవాసులు అనేకమార్లు ఫోన్ చేసిన, వాట్సాప్ మెసేజ్లు చేసిన ఏ మాత్రం స్పందించడం లేదు,తద్వారా కాలనీలో డ్రైనేజీ సమస్య రోజు రోజుకి జటిలం కావడం జరుగుతుందనీ కాలనీవాసులు వాపోతున్నారు.రోజు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు,విధులకు వెళ్లే ఉద్యోగులు వరి చేను కరిగేటిని తలపించే బురుజలో నడుస్తూ నారక యాతన అనుభవించడం జరుగుతుందనీ,మట్టి రోడ్లు బురజమయం కావడంతో కాలనీలోకి వాటర్ బబుల్స్ తీసుకొచ్చే ఆటోలు సహితం రావడం లేదని కాలనీ వాసులు చెబుతున్నారు.కాబట్టి ఈ సమస్యను మున్సిపల్ సిబ్బంది పట్టించుకోనందున,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని కాలనీవాసులు భావిస్తున్నారు.

# రైలు చక్రాలలో మంటలు..

**- తప్పిన పెద్ద ప్రమాదం..**

**శంకర్ పల్లి రైల్వే స్టేషన్ దాటిన కొన్ని నిమిషాలకు ఘటన..**

రాయల్ పోస్ట్ న్యూస్ శంకర్ పల్లిబీ డిసెంబర్ 18.



హైదరాబాద్ నుంచి బెలగావి వెళ్తున్న స్పెషల్ ట్రైన్ లో ఆకస్మాత్తుగా పొగ మంటలు వ్యాపించాయి..గురువారం రాత్రి 7:20 గంటల ప్రాంతంలో శంకర్ పల్లి రైల్వే స్టేషన్ దాటిన తర్వాత వెనుక బోగీలో చక్రాల వైపు నుండి పొగలు వస్తుందటంతో రైలును 20 నిమిషాల పాటు నిలిపివేశారు ట్రైన్లోని ఫైర్ ఫైర్ బాక్స్ లతో మంటలను ఆర్పి వేశారు వివరాల్లోకెళ్తే ట్రైన్ నెంబర్ 07043 హైదరాబాదు నుండి బెలగావి వెళుతున్న స్పెషల్ రైలు 7 గంటల ప్రాంతంలో లింగంపల్లి స్టేషన్ నుండి బయలుదేరింది. శంకరపల్లి రైల్వే స్టేషన్ దాటిన తర్వాత వెనుక భాగం నుండి పొగలు రావడంతో గుర్తించిన గార్డు వెంటనే రైలు నిలిపివేశారు చక్రాలకు పట్టాలకు మధ్యలో రాపిడి వల్ల పొగలు వచ్చి మంటలు అంటుకున్నాయి.పెద్దగా ప్రమాదం ఏమీ లేదని అధికారులు తెలిపారు. ఈ సంఘటనతో ఒక్కసారిగా రైల్ లోని ప్రయాణిస్తున్న ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు లింగంపల్లి నుండి నేరుగా వికారాబాద్లో ఆగే ట్రైన్ ఈ సంఘటన మూలంగా శంకర్ పల్లి రైల్వే స్టేషన్ దాటాక తాత్కాలికంగా నిలిపారు ఈ సంఘటన కారణాలను విశ్లేషిస్తున్నట్లు తెలిసింది. పెద్ద ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. సకాలంలో గుర్తించి రైలు ఆపటం ద్వారా వెనుక జర్నల్,మహిళల బోగి ప్రయాణికులతో పాటు మిగతా వారంతా ఊపిరి పీల్చుచుకున్నారు.

# రాబోయే ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ దే మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి.



**- గ్రామస్తులతో కలిసి మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని కలిసిన మహాలింగాపురం సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి..**

రాయల్ పోస్ట్ న్యూస్ శంకర్ పల్లిబీ డిసెంబర్ 18.

శంకర్ పల్లి మండలం లోని మహాలింగాపురంలో గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ మచ్చన్నగారి రాఘవేందర్ రెడ్డి గురువారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు సబితా ఇంద్రారెడ్డి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. యువ నేత కార్తీక్ రెడ్డి తో కలిసి సర్పంచ్, వారి సభ్యులను సన్మానించారు.చిన్న వయసులోనే గ్రామ ప్రథమ పౌరునిగా ఎన్నికైనందున ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని మహాలింగాపూర్ సర్పంచ్ రాఘవేందర్ రెడ్డికి సూచించారు.ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ మాణిక్ రెడ్డి, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జి గోవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి, శంకర్ పల్లి మున్సిపల్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు న్యాయవాది ఉపేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ యాదగిరి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగల మల్లేష్, చంద్రశేఖర్, ప్రభాకర్ చారి, పి మల్లారెడ్డి పి ఎం ఆర్, మైముద్ అలీ, బింరావ్, ఇస్మాయిల్, జాఫర్, సలావొద్దీన్, మాణిక్యం,దయాకర్, నరేందర్ రెడ్డి, వెంకటయ్య, కృష్ణ, మాణిక్ రెడ్డి,పాపిరెడ్డి భూపాల్ రెడ్డి, ఇంద్రారెడ్డి,గొల్ల మల్లేశం, జంగయ్య,అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నందు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు భవనం పైనుంచి కాలు జారిపడి మేస్త్రి మృతి..




రాయల్ పోస్ట్ న్యూస్ శంకర్ పల్లిబీ డిసెంబర్ 18.

భవన నిర్మాణంలో పనిచేస్తున్న ఓ మేస్త్రి ప్రమాదవశాత్తు కాలు జారీ కిందపడి మృతి చెందిన సంఘటన గురువారం శంకర్ పల్లి పట్టణంలో చోటుచేసుకుంది. శంకర్ పల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన అనరులోహక్ (31) ఏడు నెలల క్రితం బతుకుదెరువు నిమిత్తం తన అన్న తో కలిసి శంకర్ పల్లి కి వచ్చాడు. అప్పటినుంచి మేస్త్రి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం పట్టణంలోని శాంటమ్ హోమ్స్ లో సీలింగ్ పనులు చేస్తుండగా.. ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. చికిత్స కోసం మొదట శంకర్ పల్లి లోని లలిత హాస్పిటల్ కి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం పఠాన్ చెరువు కు తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. భవన నిర్మాణంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా తన సోదరుడి మృతి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


# బ్యాంకింగ్ వ్యవస్థలో సహకార పట్టణ బ్యాంకుల పాత్ర కీలకం



రాయల్ పోస్ట్ న్యూస్ హైదరాబాద్, డిసెంబర్ 18 :

భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థలో సహకార పట్టణ బ్యాంకులు కీలకమైన పాత్ర వహిస్తున్నాయని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. మహేష్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గాన్ని ఆయన సత్కరించారు. కార్యక్రమంలో మహేష్ బ్యాంక్ మాజీ చైర్మన్ రమేష్ బంగ్, గోవింద్ రాఠీ, వై. కృష్ణ, శివలాల్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# నాంచారి పేట సర్పంచ్ బెల్లి మల్లేష్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



రాయల్ పోస్ట్ మోటకొండూర్ డిసెంబర్ 18

యాదాద్రి భువనగిరి జిలాల్లో గెలుపొందిన బిఆర్ఎస్ సర్పంచ్ లకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చే సన్మాన కార్యక్రమంలో భాగంగా నాంచారి పేట గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి పై గెలిచిన బి ఆర్ఎస్ అభ్యర్థి బెల్లి మల్లేశ్ యాదవ్ కి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ సన్మానించి షీల్డ్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంది వెంకట్ రాంరెడ్డి మాజీ ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణరెడ్డి బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పైళ్ల దయాకర్ రెడ్డి ఎలిమినేటి రాంరెడ్డి పైళ్ళ నారాయణరెడ్డి పీసరి మల్లారెడ్డి పోతగాని వెంకటేష్ దేవల్ల నరసింహ పోతగాని సత్యనారాయణ యాదయ్య గంధమల్ల కరుణాకర్ గణగణ నాగరాజు గంధమల్ల ఇస్తారి బచ్చే పర్వతాలు కప్పే సబితా మల్లేష్ వరికుప్పల కవిత దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక



## నూతన సర్పంచ్,ఉపసర్పంచ్ వార్డు నంబర్స్ నీ సత్కరించించిన నాతరగ నరేష్ మరియు అనిల్ కుమార్





రాయల్ పోస్ట్ న్యూస్ కొత్తగూడెం డిసెంబర్ 18/

కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం బాబుక్యంప్ గ్రామపంచాయతీ నందు నూతనంగా గెలుపొందినా సర్పంచ్ నూనావత్ కుమారి,ఉపసర్పంచ్ పాలమూరి శ్రీను,వార్డు నంబర్ జోగా విశ్వేశ్వరరావు మరియు వీరి గెలుపులో కీలకపాత్ర పోషించిన దుర్గరాశి వెంకన్న ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శాలువాతో సత్కరించిన యువ నాయకుడు నాతరగ నరేష్ మరియు క్రాంతి కుమారు,డి శ్రీను,కంపేల్లి హరీష్ గోపి,శెట్టి ఉమాశంకర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి అభినందించారు

# మాటలు కాదు పనితోనే పాలన చేస్తానన్న నూతన సర్పంచ్ రాజక్క సంకల్పం

### - పారిగాం గ్రామానికి నూతన సూర్యోదయం

రాయల్ పోస్ట్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 18

సిర్పూర్(టీ) మండలం పారిగాం గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజల తీర్పు స్పష్టంగా వెలువడింది. మార్పు కావాలన్న గ్రామ ప్రజల ఆకాంక్షకు ప్రతీకగా చనకపురి రాజక్క (లావణ్య) నూతన సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. ఈ విజయం ఒక్క వ్యక్తికి మాత్రమే కాదు%ౌ% పారిగాం గ్రామ భవిష్యత్తుకు ఇచ్చిన ప్రజల ముద్రగా మారింది.గ్రామంలోని ప్రతి గల్లీ, ప్రతి ఇంటి సమస్య తన సమస్యగా భావిస్తూ ప్రజల మధ్యే ఉండే నాయకత్వం కావాలన్న ఆలోచనతో ప్రజలు ఇచ్చిన తీర్పే ఈ గెలుపు. మాటలకే పరిమితమైన పాలన కాదు%ౌ% పని చేసి చూపించే సర్పంచ్ కావాలన్న ఆశకు రాజక్క (లావణ్య) ప్రతిరూపంగా నిలిచారు.

**ప్రజల నమ్మకం విజయానికి మూలాధారం...**

ఎన్నికల ప్రచారంలో హంగు, ఆర్భాటాలకు దూరంగా%ౌ% నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి బాధలు విన్న నాయకురాలు రాజక్క (లావణ్య). తాగునీటి సమస్యలు,పారిశుధ్య లోపాలు పేదలకు పథకాలు అందకపోవడం వంటి సమస్యలపై స్పష్టమైన అవగాహనతో ముందుకు వచ్చారు.ఓటు అడగడానికి కాదు%ౌ% మీ సమస్యలు తీర్చడానికి వచ్చాను" అన్న ఆమె మాటలు ప్రజల మనసులను గెలిచాయి. అందుకే



గ్రామ ప్రజలు ఆమెకు పూర్తి మెజార్టీతో సర్పంచ్ బాధ్యతలు అప్పగించారు.

**మహిళా శక్తికి పారిగాం ప్రజల ముద్ర...**

ఈ విజయం మహిళా నాయకత్వానికి వచ్చిన గొప్ప గౌరవం. గ్రామ పాలనలో మహిళలు ముందుంటే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందన్న నమ్మకాన్ని పారిగాం ప్రజలు ఈ ఎన్నికల ద్వారా చాటిచెప్పారు. నిజాయితీ, పారదర్శకత, బాధ్యతాయుత పాలనకు రాజక్క (లావణ్య) ప్రతీకగా నిలుస్తారని గ్రామస్తులు విశ్వసిస్తున్నారు.

**అభివృద్ధే లక్ష్యంగా ముందడుగు...**

నూతన సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టనున్న చనకపురి రాజక్క (లావణ్య) ఇప్పటికే తన కార్యాచరణపై స్పష్టత ఇచ్చారు. గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం,స్వచ్ఛత%-%పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి, పేదలకు ప్రభుత్వ పథకాలు నేరుగా అందేలా చర్యలు, మహిళలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం తన ప్రధాన అజెండాగా పేర్కొన్నారు.

**అధికారం కాదు%ౌ% సేవే సర్పంచ్ లక్ష్యం...**

సర్పంచ్ అంటే కుర్చీ కాదు ప్రజల బాధ్యత" అనే ఆలోచనతో పాలన సాగిస్తానని రాజక్క (లావణ్య) స్పష్టం చేశారు. ప్రతి నిర్ణయం గ్రామసభలో చర్చించి ప్రజల భాగస్వామ్యంతో తీసుకుంటానని తెలిపారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారిగాం గ్రామాన్ని మండలానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని పేర్కొన్నారు.

**పారిగాం గ్రామానికి నూతన ఆశ, నూతన ఉత్సాహం...**

చనకపురి రాజక్క (లావణ్య) విజయం ఒక ఎన్నికల ఫలితం మాత్రమే కాదు%ౌ% ఇది మార్పుకు నాంది. నిరాశలో ఉన్న గ్రామానికి నూతన ఉత్సాహం నింపిన తీర్పు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మాటలకంటే పనితో సమాధానం చెప్పే సర్పంచ్‌గా ఆమె నిలుస్తారని గ్రామ ప్రజలు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు.పారిగాం అభివృద్ధి ప్రయాణం ఇప్పుడు మొదలైంది%ౌ%ఆ ప్రయాణానికి దిశానిర్దేశం చేయబోయేది నూతన సర్పంచ్ చనకపురి రాజక్క (లావణ్య).

## టేక్మల్ గ్రామంలో చెరువు ఆయకట్టు కింద ఉన్న పొలాలకు తైబందు నిర్వహించాలి



రాయల్ పోస్ట్ న్యూస్ టేక్మాల్ డిసెంబర్ 18/

టేక్మాల్ మండల తహసిల్దార్ తో చర్చిస్తున్న మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ మరియు ఉప సర్పంచ్ మేకల కాడి శంకరయ్య, మరియు టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ ,మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య , వీరందరి సమక్షంలో తహసిల్దార్ పోయిన సంవత్సరం ఎలాగా ఎంతవరకైతే తైబందు ఉన్నదో అదే రకంగా ఈ సంవత్సరం కూడా తైబందు పెడతాము అని తహసిల్దార్ తులసీరామ్ హామీని ఇచ్చారు ఇప్పుడు ఎలక్షన్స్ లో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు బిజీగా ఉన్నారు కాబట్టి వారితో చర్చించి రైతులకు అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు ఈ తై బందు విషయంలో రైతులకు అందరికీ న్యాయం జరుగుతుందని ఆయన ఆదేశించారు

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### - తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

రాయల్ పోస్ట్ న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాడిసెంబర్ 18

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా అన్నారు. జిల్లా కేంద్రం లోని ఎస్ వి హెూటల్ కాన్ఫరెన్స్ హల్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులపై దాడులు పెరగడం, అర్హులైన అందరికీ అందరికీ అక్రిడేషన్ కార్డులు కల్పించాలని,50 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు



వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం డి. ఫసిఓద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు కదిర్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా 19వ వార్షికోత్సవం

రాయల్ పోస్ట్ న్యూస్ భువనగిరి డిసెంబర్ 18/

షిరిడి సాయిబాబా 19వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు మన తెలంగాణ గుండాల మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో 19వ వార్షికోత్స వాన్ని పరిష్కరించుకొని ఆలయంలో అభిషేకం తో పాటు సామూహిక సత్యసాయి వ్రతాలు నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు ఈ కార్యక్రమం పాల్గొని వ్రతాలు నిర్వహించారు ఈ సందర్భంగా గంగాపురం నూనె గూడెం నిర్మల రామారం మోత్కూర్ గ్రామం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కార్యక్రమం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నూతనంగా ఎన్నికైన గుండాల గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య ఉపసర్పంచ్ ఆవుల సాయిప్రసాద్ తోపాటు వార్డు సభ్యుల ను రామారావు సర్పంచ్ మచ్చ నాగిరెడ్డి లను షిరిడి సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువా మెమొంటోతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ ట్రస్ట్ సభ్యులు జువాలజీ కృష్ణయ్య శాంశెట్టి శ్రీనివాస్ సిద్ధారెడ్డి మైస రమేష్ శ్రీనివాస్ రెడ్డి వేదాంతం దయాకర్ వరలక్ష్మి భక్తులు పాల్గొన్నారు



# భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న నరేంద్ర మోడీ... ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తాం...

### - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య

రాయల్ పోస్ట్ న్యూస్ భువనగిరి డిసెంబర్ 18/

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ పై లోక్ సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ పై నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్లుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై అక్రమాలపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టి బిజెపి కార్యాలయం ముట్టడికి బయలుదేరే సందర్భంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేసి యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చి ప్రాణ త్యాగాలు చేసి దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్న గాంధీ కుటుంబాన్ని దోషులుగా చిత్రీకరించడానికి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ఈడి సిబిఐ ఈసీని అడ్డుపెట్టుకొని ఈదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబ సభ్యులైన శ్రీమతి సోనియా గాంధీని శ్రీ రాహుల్ గాంధీ ని నేషనల్ హెరాల్డ్ కేసులో గురువారం చార్జి షీట్ వేయడాన్ని చాలా దురదృష్టకరం రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీకి బిజెపి కేంద్ర ప్రభుత్వానికి దేశ ప్రజలంతా సరైన బుద్ధి చెప్తారని గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసి దేశం కోసం సర్వత్యాగాలు చేసి కుటుంబాన్ని ఈరకంగా మీచేతిలోకి రాజ్యాంగాన్ని తీసుకొని మీ చేతిలోకి ఈడి ఈసి



సిబిఐ ప్రజాస్వామ్య పద్ధతిలో చట్టాలను అమలు చేసే వాళ్లను మీ చేతిలో పెట్టుకొని గాంధీ కుటుంబాన్ని బదలాం చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు మీరు చేసే యొక్క ప్రయత్నం కూడా దేశ ప్రజలను నమ్మరని బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయాలి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలినీ శ్రీమతి సోనియా గాంధీ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పోరాడుతూ ఉంటే బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగా గత పది ఏళ్ల నుండి నేషనల్ హెరాల్డ్ కేసును అడ్డుపెట్టుకొని ఈ విధమైన చర్యలు చేస్తే భారతదేశంలో ఉన్న పౌరులందరూ వ్యతిరేకిస్తున్నారు. ఈరోజు నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిపోతూ సామాన్య ప్రజలకు నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి మతాన్ని అడ్డుపెట్టుకొని కులాన్ని అడ్డుపెట్టుకొని మోడీ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారు ఈరోజు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సైనులు చేస్తున్న ధర్నాలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లాలో బిజెపి కార్యాలయం ముట్టడి చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ బర్రె జహంగీర్ తంగేళ్లపల్లి రవికుమార్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కూర వెంకటేష్ పడిగెల ప్రదీప్ ఈరపాక నరసింహ దర్గాయి హరిప్రసాద్ పిట్టల బాలరాజ్ శివకుమార్ రాచమల్ల రమేష్ మంచి కంటి కృష్ణమూర్తి బీస్కుంట్ల సత్యనారాయణ చిన్నగారి బాలరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక


# క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం

రాయల్ పోస్ట్ న్యూస్ జనగాం డిసెంబర్ 18/

జనగామ పట్టణంలోని 14వ వార్డు పార్క్‌లో జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ వారి ఆధ్వర్యంలో, మున్సిపల్ కమిషనర్ గారు, మున్సిపల్ సిబ్బంది మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థుల సహకారంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంను 18-12-2025 తేదీన విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ పార్క్‌లో గతంలో పిల్లలు మరియు ప్రజలు వినియోగించకుండా, మద్యపానం, డ్రగ్స్ వంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతూ, పాములు-కోతులు తిరుగుతూ, చెట్లు-చెత్త అధికంగా పెరిగి ఉండేది. అటువంటి పరిస్థితుల్లో ఉన్న పార్క్‌ను ఈరోజు పూర్తిగా శుభ్రం చేసి, ప్రజలు నడక కోసం ఉపయోగించుకునేలా వాక్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు, పిల్లలు ఆనందంగా ఆడుకునేలా అనుకూల వాతావరణాన్ని కల్పించాం. ఈ కార్యక్రమం ఘనంగా విజయవంతం కావడానికి ప్రత్యేక సహకారం అందించిన మున్సిపల్ కమిషనర్ శ్రీ మహేందర్ రెడ్డి గారికి, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పావని కుమారి గారికి మరియు కాలేజీ లెక్చరర్ స్టాఫ్ కి జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొని సహకరించిన మున్సిపల్ సిబ్బందికి, ఎన్‌సీసీ విద్యార్థులకు, స్థానిక మహిళలకు మరియు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో శుభ్రత, హరిత వాతావరణం యొక్క ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.



# పురుగు మందు సేవించి ఒకరు మృతి

మెదక్ జిల్లా ప్రతినిధి, రాయల్ పోస్ట్,డిసెంబర్18,

పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన బైకనీ శ్రీనివాస్(38) ప్రైవేటు డ్రైవర్ గా పని చేసేవాడు.కొన్ని నెలల క్రితం జరిగిన ఓ ప్రమాదంలో కాలు విరిగి ఇంటి వద్దే ఉంటున్నాడు.కాలు విరిగిందని ఏ పని చేయలేక పోతున్నానని తరచూ ఇంట్లో బాధ పడుతుండేవాడు.మనస్తాపం చెందిన అతను జీవితంపై విరక్తి చెంది బుధవారం ఇంట్లో నుంచి పొలం వద్దకు వెళ్లాడు.పురుగు మందు సేవించి అవస్థ పడుతుండగా స్థానికులు గమనించి చికిత్స కోసం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి సమయంలో మృతి చెందాడు.మృతుడి భార్య ఎలీషా ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.



# ఫిరాయింపులను నిరోధించే చట్టానికి విలువేదీ?

-భారత రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపులు సర్వసాధారణంగా మారాయి. ఒక పార్టీలో గెలిచి, మరొక పార్టీలోకి వెళ్లడాన్ని నిరోధించేందుకు చట్టంతెచ్చినా, పెద్దగా ప్రయోజనమైతే కనిపించడం లేదు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న నేతల గోడదూకుళ్లకు అడ్డకట్ట పడాలంటే -ఫిరాయింపుల నిషేధ చట్టాన్ని పటిష్టం చేయాలి. రాజకీయ నేతలు ఒక పార్టీ నుంచి మరొక పార్టీ గూటికి చేరడాన్ని సూచించే ఆయా రామ్-గయా రామ్ సంస్కృతి భారతదేశంలో కొత్తేమీ కాదు.

- చాలా రాష్ట్రాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీలు మారిన ఉదంతాలు కోకొల్లలు. రాజ్యాంగంలోని పదో షెడ్యూలులో పొందుపరచిన ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని 1985లో తీసుకొచ్చారు. 1960ల్లో, 70ల్లో పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికైన సభ్యులు ఇష్టారీతిన పార్టీ ఫిరాయింపులకు పాల్పడేవారు.

- దాన్ని నిరోధించేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. అయితే, చట్టం అమలులోకి వచ్చిన తరవాత కూడా దేశంలో పెద్దసంఖ్యలో ఫిరాయింపులు చోటుచేసుకున్నట్లు రాజ్యాంగం పనితీరును సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన జాతీయ కమిషన్ ఆక్షేపించింది. పదో షెడ్యూలు ఎందుకిలా అచేతనంగా మారిపోయిందనేది ప్రశ్నగానే మిగిలిపోయింది.

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గోవా, మణిపూర్, మధ్యప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్. ఇలా అనేక రాష్ట్రాలలో ఫిరాయింపుల పేరిట ప్రజాప్రతినిధులు సులువుగా పార్టీలు మారుతున్నారు. మరి, ప్రజాతీర్పునకు, పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని అనర్హులను చేయాలంటూ 38 ఏళ్ల కిందట తీసుకొచ్చిన ఫిరాయింపులు నిరోధక చట్టం ఏం చేస్తోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

హైదరాబాద్, డిసెంబర్ 18 :

ఒక పార్టీలో గెలవడం, మరో పార్టీలో చేరడం. అక్కడ మంత్రి పదవి రాక పోతేనో, మరో కారణంతోనో మరో పార్టీ లోకి మారడం. పార్టీ అధికారం కోల్పో తుందంటే అధికారం చేపట్టే పార్టీలో చేర డం వంటివి ఈ మధ్య కాలంలో తరచూ వింటున్నాం.. చూస్తున్నాం. వాస్తవానికి ప్రజాస్వామ్యానికి ప్రధాన మూలస్థంభ మైన రాజకీయాలను నెరపే ప్రజా ప్రతిని ధులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి.కానీ ప్రస్తుతం స్వార్థపూరిత రాజకీయాల చుట్టూనే ప్రజా ప్రతినిధులు తిరుగుతున్నారు. అటు రాజకీయ పార్టీల కు, ఇటు ప్రజా ప్రతినిధులకు నైతిక విలువ లే లేని పరిస్థితి దాపురించింది. పార్టీలు ఫిరాయించడమనేది సర్వసాధారణమై పోయింది. ఫిరాయింపులు పెచ్చరిల్లిపోవ డానికి అన్నీ పార్టీలూ కారణమే. దీనికి అన్నిపార్టీలు బాధ్యత వహించాల్సిన అవ సరముంది. రాజకీయ అవినీతికి, అనిశ్చితి కి, అస్థిరతకు కారణమవుతున్న పార్టీ ఫిరా యింపుల చట్టం గురించి తెలంగాణలో ఇప్పుడు జోరుగా చర్చ సాగుతోంది. ఆచరణలో నియంతృత్వం..రాజ్యాంగం ప్రసాదించిన రాజకీయ స్వేచ్ఛతో తమ రాజకీయ పార్టీల సిద్ధాం తాల బలంతో ప్రజల సమస్యలను పరిష్క రిస్తూ వారి తలలో నాలుకగా మారి వారి అభిమానాన్ని చూ రగొనాల్సిన రాజకీయ విధానానికి కాలం చెల్లింది. ప్రస్తుతం కులాల కుంపట్లు రాజే స్తూ, మత విద్వేషాలను రెచ్చగొడుతూ, ఓటర్లను ప్రలోభపెడుతూ నోట్ల కట్టల ద్వారా ధనవంతులే చట్ట సభల్లోకి ప్రవేశించగలుగుతున్నారు.పార్టీలు సైతం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఓ ప్రజాప్రతినిధిని గెలిపించుకోవడం కన్నా అందులోని సగం ఖర్చుతో ఫిరాయింపు ద్వారా తమ పార్టీలో కలుపుకోవడం సులభమనే కొత్త సిద్ధాంతం వెలుగు లోకి వచ్చింది. ఫిరాయింపులు జరిగినప్పుడు హార్స్ ట్రేడింగ్ ద్వారా ఎమ్మెల్యేలను అంగట్లో సరుకుల్లా కొనుగోలు చేస్తున్నారు. కానీ ప్రభుత్వాలు మాత్రం మా అభివృద్ధి కార్యక్రమాలతో ఆకర్షితులై మా ప్రభుత్వంలో చేరుతున్నారని బుకాయిస్తూ ఫిరా యింపులను ప్రోత్సహిస్తున్నాయి.ఇటు గెలిచిన ఎమ్మెల్యేలు సైతం అధికారంలో వున్న వారికే అన్ని అభివృద్ధి పథకాలు, ఆర్థిక వనరులు సమకూర్చుకునేందుకు అవకాశం ఉంటుందని.. రాజ్యాంగాన్ని విస్మరించి ఫిరాయింపుల ద్వారా అధికారానికి చేరువై స్వా మి కార్యంతో పాటు కోట్లకు పడగెత్తాలనే తమ స్వకార్యం కూడా నెరవేరుతోందని భా విస్తున్నారు. ఫలితంగా ప్రతిపక్షమే లేని ప్ర భుత్వాలు కొనసాగుతున్నాయి.ఈ చర్యల ఫలితంగా చట్టసభల లోపలా, బయటా ప్రజల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పాలనా విధానాల రూపకల్పనపై అధికార, విపక్షాల మధ్య అర్థవంతమైన చర్చ జరగాలనే ప్రజాస్వామ్య స్ఫూర్తి కొరవడి ప్రజా స్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ఫలితంగా ప్రజాస్వామ్యం ఆచరణలో ని యం తృత్వ పాలనా విధానంగా మారుతోంది. ఈ పరిణామం ప్రజలకూ, దేశానికి మంచిది కాదనే భావన సర్వత్రా వెల్లువెత్తుతోంది.ఫిరాయింపు చట్టం ఉన్నా...ఒక పార్టీ దేశాన్ని, లేదా రాష్ట్రాన్ని పాలించడానికి అవసరమైన మెజార్టీని కలిగివు న్నప్పుడు ఏ పార్టీ టికెట్‌తో నైనా చట్ట సభలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఆ పార్టీ ప్రతిధులుగానే కొనసాగేవారు. కానీ కాల గమనంలో సంకీర్ణాల యుగం ప్రారంభమై జాతీయ పార్టీల ప్రాధాన్యత తగ్గి, ప్రాంతీయ పార్టీలు రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకుని ఇతర జాతీయ పార్టీతో అలెయెన్స్ భాగస్వాములుగా మారి సదరు జాతీయ పార్టీకి కేంద్రంలో అధికారాన్ని అందించడానికి ఉపయోగపడడం ప్రారంభమైన తర్వాత పార్టీల ఫిరాయింపులు ఉధృతమైనవనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదుతమను ఎన్నికల్లో గెలిపించిన పార్టీల పట్ల, సిద్ధాంతాల పట్ల కృతజ్ఞత లేకుండా అధికారం కోసం కళ్ళు చెదిరే ప్యాకేజీల ఆకర్షణ వలలో పడి యధేచ్ఛగా పార్టీలు ఫిరాయిస్తూ తమని గెలిపించిన తల్లి లాంటి పార్టీని గేలిచేస్తూ తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న వైనం అత్యంత దురదృష్టకరం. ఇలా రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వాలనే కూల్చు తూ రాజకీయ అస్థిరతను సృష్టిస్తున్నారనే 1985లో యూపీఏ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని జారీ చేసింది.మళ్లీ 2003లో దానిని సవరించినా చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని పార్టీమారిన ఉదంతాలను చూస్తున్నాం. ఇటీవలే ఎనిమిది రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేసిన సంఘటనలతో రాజకీయ విలువలు అధఃపాతాళానికి చేరిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని మరింత లోతుగా అధ్యయనం చేసి లొసుగులను సరిచేయాలనే వాదన క్రమేణా బలపడుతోంది.చట్టాల్లో లొసుగులు..రాజీవ్‌గాంధీ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపులను నియంత్రించే లక్ష్యంతో 1985లో 52వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగానికి 10వ షెడ్యూల్‌ను చేర్చి, దానిలో 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టా న్ని' వివరించింది. దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించి, బలోపేతం చేయడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. ఆర్టికల్స్101, 102 190, 191ల్లో పార్టీ ఫిరాయిం పుల నిరోధక చట్టం గురించి పేర్కొన్నారు.కానీ పదో షెడ్యూలు ముసాయిదాలోని లొసుగులే ఫిరాయింపులకు తావిస్తున్నాయి. ముఖ్యంగా మూకుమ్మడి ఫిరాయింపులకు అవి అవకాశమిస్తున్నాయి. ఎవరైనా చట్టసభ సభ్యులు తమ పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నా, లేదా పార్లమెంటు లోగాని, రాష్ట్రాల అసెంబ్లీలోగాని సొంత పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా ఓటు వేసినప్పుడు పదో షెడ్యూలు ప్రకారం అనర్హత వేటు పడుతుంది. స్వతంత్ర ఎంపీలు లేదా ఎమ్మెల్యేలు ఎన్నికైన తరవాత ఏదైనా రాజకీయ పార్టీలో చేరితే అనర్హతకు గురవుతారు.కానీ- స్పీకర్, చైర్‌పర్సన్ దగ్గర అనర్హత వేటుకు సంబంధించిన పిటిషన్లు చాలాకాలం పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. ఫిరా యింపుల నిరోధక చట్టంలో రెండు మినహాయింపులున్నాయి. రాజకీయ పార్టీలో చీలిక లకు సంబంధించినది ఒకటైతే, రెండోది పార్టీల విలీనానికి చెందినది. పార్టీలు, చట్టసభ సభ్యుల మధ్య సైద్ధాంతిక విభేదాలు తలెత్తినప్పుడు ఫిరాయింపుల వంటి మినహాయింపులను ఉపయోగించుకోవచ్చని ఈ చట్టంపై జరిగిన పార్లమెంటరీ చర్చలు స్పష్టంచేస్తున్నాయి.ఉద్దేశాలు మంచివే అయినా. ఇలాంటి మినహాయింపులను చాలామంది తమకు అనుకూలంగా వాడుకుంటున్నారు. అలా పదేపదే ఫిరాయింపులకు పాల్పడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టడానికి ఉపయోగిస్తుండటంతో 2003లో చీలిక మినహాయిం పును తొలగించారు. విలీనానికి సంబంధించిన మినహాయింపు మాత్రం కొనసాగు తోంది. పదో షెడ్యూలు ప్రకారం... ఒకవేళ అభ్యర్థులు ఒకేసారి

# ఆదివాసీ హక్కుల రక్షణ, భాగస్వామ్యంతోనే

భారత రాజ్యాంగంలో ఆదివాసీ ప్రాంత పాలనకు ప్రత్యేక స్థానం ఉంది. దేశంలోని వైవిధ్యాన్ని గౌరవిస్తూ, సమానత్వాన్ని న్యాయంగా అమలు చేయాలనే సంకల్పంతో ప్రజాస్వామ్యంలో చేసిన అత్యంత సున్నితమైన ప్రయోగాలలో రాజ్యాంగం ఐదో షెడ్యూల్ ఒకటి. ఆదివాసీ సమాజాల ప్రత్యేక సామాజిక-సాంస్కృతిక స్వరూపాన్ని గుర్తించిన రాజ్యాంగం, వారి హక్కుల రక్షణ కోసం ప్రత్యేక నియమాలను రూపొందించింది.ఆర్టికల్ 244(1) మరియు ఐదో షెడ్యూల్ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంతాలకు ప్రత్యేక పాలనా వ్యవస్థ ఏర్పాటయింది. సమానత్వం అంటే అందరికీ ఒకే విధమైన చట్టాలు వర్తింపజేయడం కాదని, న్యాయం సాధించాలంటే భిన్నమైన పరిస్థితులకు భిన్నమైన రక్షణ అవసరమని రాజ్యాంగం గుర్తిస్తుంది. అయితే రాజ్యాంగ పరిరక్షణ నియమాల లక్ష్యం నేపథ్యంలో ఒక కీలక ప్రశ్న లేవనెత్తుతోంది. ఆదివాసీల హక్కులను కాపాడేందుకు రూపొందించిన ఐదో షెడ్యూల్ తన లక్ష్యాన్ని నిజంగా సాధిస్తున్నదా?2011 జనగణన ప్రకారం భారతదేశంలో షెడ్యూల్డ్ తెగల జనాభా సుమారు 10.4 కోట్లుగా ఉంది. ఇది దేశ జనాభాలో 8.6 శాతం. ఐదో షెడ్యూల్ కింద ప్రకటించిన షెడ్యూల్డ్ ఏరియాలు దేశ భూభాగంలో సుమారు 11.3 శాతం విస్తీర్ణంలో ఉన్నాయి. ఇవి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార?ండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి. అయితే మొత్తం ఆదివాసీ జనాభాలో కేవలం 41 శాతం మాత్రమే ఈ షెడ్యూల్డ్ ప్రాంతాలలో నివసిస్తుండగా, మిగిలిన 59 శాతం ఐదో షెడ్యూల్ రక్షణ పరిధికి బయట ఉన్నారు.నెహ్రూ పంచశీల సూత్రం1958లో జవహర్‌లాల్ నెహ్రూ ప్రతిపాదించిన 'ఆదివాసీ పంచశీల సూత్రం' అభివృద్ధి పేరుతో ఆదివాసీలను ప్రధాన స్రవంతిలో బలవంతంగా కలిపివేయాలనే విలీన భావనను ఆయన తిరస్కరించారు. ఆదివాసీల సంస్కృతి, జీవన విధానం, స్వయంపాలనను గౌరవిస్తూ అభివృద్ధి జరగాలని నెహ్రూ స్పష్టం చేశారు. బయటి వారి జోక్యం తగ్గించి, అవసరమైన చోట సాంకేతిక సహాయం మాత్రమే అందించాలన్నది ఆయన దృష్టి కోణం. అంటే ఆదివాసీలే తమ ప్రాంత పాలనలో ప్రధాన పాత్ర పోషించాలి. వారి అభివృద్ధిని వారే నిర్దేశించుకోవాలి.గవర్నర్ అధికారాలు-రాజ్యాంగ ఉద్దేశంఅవసరమనుకుంటే ఆదివాసీల హక్కుల రక్షణకు గవర్నర్ ఒక నోటిఫికేషన్ ద్వారా ఐదో షెడ్యూల్ పేరా 5(1) ప్రకారం, కేంద్ర లేదా రాష్ట్ర చట్టాలు షెడ్యూల్డ్ ఏరియాలకు వర్తించకూడదని లేదా మార్పులతో వర్తించాలని నిర్ణయించవచ్చు. అవసరమైతే అ మార్పులను చట్టాల అమలులోకి రాక మునుపు కాలానికి కూడా వర్తింపజేయవచ్చు. ఆ అధికారం ఆదివాసీ ప్రయోజనాలకు హానికరమైన చట్టాల నుంచి రక్షణ కల్పించే శక్తివంతమైన సాధనం.అలాగే పేరా 5(2) కింద 'శాంతి, మంచి ప్రభుత్వ పాలన' కోసం షెడ్యూల్డ్ ఆదివాసీ భూమి బదలాయింపులు, వడ్డీ వ్యాపారం, సామాజిక నియంత్రణ వంటి అంశాలపై గవర్నర్ నిబంధనలు రూపొందించ వచ్చు. గిరిజన సలహా మండలి సిఫార్సులు, రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత ఇవి చట్టబద్ధత సంతరించుకుంటాయి.న్యాయవ్యవస్థ పాత్రగత కొన్ని దశాబ్దాలుగా భారత దేశ న్యాయస్థానాలు ఐదో షెడ్యూల్‌ను విశ్లేషిస్తూ, దాని రక్షణాత్మక ఆత్మను, రాజ్యాంగ పరిమితులను స్పష్టత చేయడంలో కీలక పాత్ర పోషించాయి. సమత వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మధ్య నడిచిన కేసులో (1997) షెడ్యూల్డ్ ప్రాంతాలలో గవర్నర్‌కు అసాధారణమైన రాజ్యాంగ పాత్ర ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆర్టికల్ 154, 163 కింద మంత్రివర్గ సలహాకు లోబడి కాకుండా, స్వతంత్రంగా వ్యవహరించి ఆదివాసీ హక్కులను రక్షించాల్సిన బాధ్యత గవర్నర్‌పై ఉందని తీర్పు చెప్పింది. గవర్నర్ కేవలం సంతకం చేసే అధికారి కాదని, ఆదివాసీ హక్కుల రక్షకుడని పేర్కొంది.అలాగే పి.రామిరెడ్డి కేసు (1988)లో ఆదివాసీ భూ పరాయీకరణ నిరోధించడానికి 1/70 రెగ్యులేషన్ వంటి కఠిన ఆంక్షలు రాజ్యాంగబద్ధమేనని ధృవీకరించింది. ఇది పేరా 5(2) కింద గవర్నర్ శాసనాధికారాన్ని ధృవీకరించింది. రాష్ట్ర షెడ్యూల్డ్ ప్రాంతాలలో గిరిజనేతరుల పేర భూ బదలాయింపులు 1/70 రెగ్యులేషన్ నిషేధిస్తుంది. అంటే ఆదివాసీలు, గిరిజనేతరుల మధ్య అలాగే గిరిజనేతరుల మధ్య భూ బదలాయింపులు కూడా చెల్లవు. 1/70 రెగ్యులేషన్ అమలు విషయంలో ప్రభుత్వాన్ని కూడా గిరిజనేతరులు గానే భావించాలని సుప్రీంకోర్టు సమత కేసులో పేర్కొంది.అదే విధంగా, అమరేంద్ర ప్రతాప్ సింగ్ వర్సెస్ తేజ్ బహదూర్ ప్రజాపతి (2003) కేసులో, ఆదివాసీ భూములపై అనాదరణ స్వాధీనం ద్వారా గిరిజనేతరులు హక్కు సంపాదించలేరని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. సాధారణ చట్ట సూత్రాలు రాజ్యాంగ రక్షణలను అధిగమించలేవని స్పష్టం చేసింది.బాల్కో ఉద్యోగుల సంఘం వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2002) కేసులో కూడా, ఆదివాసీలకు అనుకూలమైన రిజర్వేషన్లు వంటి రక్షణాత్మక చర్యలు సమానత్వ సూత్రానికి విరుద్ధం కాదని, ఆర్టికల్ 15(4), 46 కింద అవి సమర్థనీయమని సుప్రీంకోర్టు పేర్కొంది.అయితే వాస్తవానికి షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీ ప్రయోజనాలకు రాష్ట్ర, కేంద్ర చట్టాలు అనుకూలంగా లేదా భిన్నంగా ఉన్నాయా అనేది ముందుగా పరిశీలించే సమర్థవంతమైన వ్యవస్థ చాలా రాష్ట్రాల గవర్నర్ కార్యాలయాల్లో లేదు. ఫలితంగా సాధారణ చట్టాలు యథేచ్ఛగా ఈ ప్రాంతాలకు వర్తించి ఆదివాసీ రక్షణ కోసం ఉద్దేశించిన రాజ్యాంగ ప్రత్యేక రక్షణలు క్రమంగా బలహీనపడుతున్నాయిగత న్యాయ స్థానాల భావజాలం, ఆదివాసీ హక్కుల రక్షణ విషయంలో చూసే కోణంతో పోలిస్తే ప్రస్తుత న్యాయస్థానాల ఆలోచన, తీర్పుల స్వభావంలో చాలా మార్పు కనిపిస్తున్నది. దానివల్ల ఆదివాసీ హక్కుల పరిరక్షణ మరింత జటిలమవుతున్నది.తాజా న్యాయ ధోరణులు-కొత్త సవాళ్లుచేబ్రోలు లీలా ప్రసాద్‌రావు వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం (2020) కేసులో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం, షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్థానిక ఆదివాసీలకు 100 శాతం ఉపాధ్యాయ పోస్టుల రిజర్వేషన్‌ను రద్దు చేసింది. గవర్నర్ అధికారాలు ప్రత్యేకమైనవే అయినప్పటికీ%డా%అవి రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలు, రిజర్వేషన్ పరిమితులకు లోబడి ఉండాలన్నది కోర్టు అభిప్రాయం.ఈ తీర్పు ప్రాథమిక హక్కుల ప్రాధాన్యతను సూచించినప్పటికీ, అనుకోని ప్రతికూల తీవ్ర ప్రభావాలను ఆదివాసీ జీవనం, ఉనికిపై కలిగించింది. దానివల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో షెడ్యూల్డ్ ఏరియాల్లో వేలాది స్థానిక ఆదివాసీ ఉపాధ్యాయ, ఇతర ప్రభుత్వ నియామకాలకు ఆటంకం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లోనే ఐదో షెడ్యూల్ పేరా 5(1) కింద గవర్నర్ జారీ చేసిన సుమారు 23 నోటిఫికేషన్ల ద్వారా 4,626 ఉపాధ్యాయ పోస్టులు స్థానిక ఆదివాసీలతో గతంలో భర్తీ అయ్యాయి. ఇక పేరా 5(1) కింద గవర్నర్ ఆదివాసీల ఉద్యోగ నియామక విషయంలో నోటిఫికేషన్ ఇవ్వలేరు. ఆ తీర్పు ప్రభావం ఇతర రాష్ట్ర షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీ నియామకాలపై పెద్ద ఎత్తున ప్రభావం చూపింది.ఈ దృక్కోణాన్ని ఆదివాసీ సామాజిక, మానవ హక్కుల రక్షణ సంస్థ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య నడిచిన (2023) కేసులో సుప్రీంకోర్టు మళ్లీ ధృవీకరించింది. ఐదో షెడ్యూల్ ఆదివాసీ హక్కుల రక్షణ కోసం మాత్రమేనని గిరిజనేతరుల హక్కులను విస్మరించడానికి కోసం కాదని కోర్టు పేర్కొంది.ఐదవ షెడ్యూల్ రాజ్యాంగ రక్షణ మూలాలు 1935 భారత ప్రభుత్వ చట్టంలో ఉన్నాయి. సాధారణ పాలన విషయంలో ఆ చట్టం ఇతర ప్రాంతాల నుంచి 'పూర్తిగా లేదా పాక్షిక మినహాయింపు ప్రాంతాలుగా ప్రకటించింది. సెక్షన్ 92(1) ప్రకారం, గవర్నర్ ప్రత్యేకంగా అనుమతించనంత వరకు కేంద్ర, ప్రావిన్షియల్ చట్టాలు ఈ ప్రాంతాలకు అవి నేరుగా వర్తించేవి కావు. బ్రిటిష్ కాలంలో ప్రకటించిన పాక్షిక మినహాయింపు ప్రాంతాలనే స్వతంత్రం వచ్చిన తర్వాత రాజ్యాంగం ఐదో షెడ్యూల్‌లో చేర్చారు. సాధారణ చట్టాల అమలును నియంత్రిస్తూ ప్రత్యేకంగా గవర్నర్ నోటిఫికేషన్ ఐదో షెడ్యూల్ కింద జారీ చేసేంత వరకూ అవి అమలులోనే ఉంటాయని కోర్టు తీర్పులు ఉన్నాయి. బ్రిటిష్ కాలంనాటి ఏజెన్సీ ప్రాంత ప్రత్యేక పాలనా లక్ష్యానికి ప్రస్తుత కోర్టు తీర్పులు విరుద్ధం.పాలనాధికారులు, విధాన నిర్ణేతల దృష్టిలో ఐదో షెడ్యూల్ ఒక గతకాలపు అవశేషం కాదు. అది ఇప్పటికీ జీవించే రాజ్యాంగ సాధనం. ఇది గిరిజన, గిరిజనేతరుల వేర్పాటు కోసం కాదు. ఆదివాసీ స్వయంపాలన, సంస్కృతి, సంప్రదాయ చట్టాలను గౌరవిస్తూ పాలన జరగాలన్న దృష్టికోణాన్ని ప్రతిపాదిస్తుంది. ఆదివాసీ అటవీ హక్కులు, వారి భూ పరాయీకరణ నియంత్రణ, చిన్న అటవీ ఉత్పత్తుల యాజమాన్యం, షెడ్యూల్డ్ ప్రాంత పంచాయతీ విస్తరణ (పీసా) చట్టం కింద ఆదివాసీ స్వీయ స్థానిక పాలన వంటి విధానాలు అన్నీ ఈ రాజ్యాంగ ధర్మకర్తవ్య భావనతోనే అమలు కావాలి.న్యాయపరమైన వ్యాఖ్యానాలు మారుతున్న సమయంలో, షెడ్యూల్డ్ ప్రాంత స్వయంప్రతిపత్తి క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో, 5వ షెడ్యూల్ నియమాలను బలోపేతం చేయడం అత్యవసరం. సాధారణ చట్టాలు షెడ్యూల్డ్ ప్రాంత అమలు విషయంలో వాస్తవంగా ప్రభావవంతంగా ఉండేలా అవసరమైతే స్పష్టమైన రాజ్యాంగ సవరణలు చేయాలి. ఐదో షెడ్యూల్ నిజంగా న్యాయం, స్వీయ నిర్ణయం, సాంస్కృతిక పరిరక్షణకు

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక



## పిల్లల్లో నేర ప్రవృత్తిని అరికట్టాలి



ఈ మధ్యకాలంలో పిల్లల్లో నేర ప్రవత్తి విపరీతంగా పెరిగిపోతోంది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కొంతమంది పిల్లలు చేసిన అకత్యాలు, హింసాత్మక, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడటం వంటి చర్యలు అందుకు ఉదాహరణగా నిలుస్తున్నాయి. పిల్లలు తెలిసో తెలియకో, సోషల్ మీడియా ప్రభావం వల్లనో లేక మత్తు పదార్థాలు సేవించడం వల్లనో– తమకు మంచి చెప్పేందుకు ప్రయత్నించిన ఉపాధ్యాయులపై సైతదాడులకు పాల్పడటం దారుణం. మద్యం సేవించి క్లాస్ రూమ్‌లోకి అడుగుపెట్టడం, ఆడపిల్లలపై లైంగిక దాడులకు పాల్పడటం, ఉపాధ్యాయులు మందలించారనే నెపంతో ఆత్మహత్యయత్నాలు చేయడం ఆందోళనకరం. స్మార్ట్ ఫోన్ల ప్రభావం, తల్లిదండ్రుల నిర్లక్ష్యం, ఉపాధ్యాయుల అలసత్వం వెరసి నేటి పిల్లలు ఇలా చెడు పంథాలో వెళుతుండడం కనిపిస్తోంది. పిల్లలు ఏదైనా తప్పు చేస్తే వారిని ఉపాధ్యాయులు మందలించటం అనేది వారి విధి, బాధ్యత. అయితే కొంతమంది తల్లిదండ్రులు తప్పు చేసిన తమ పిల్లలకు నచ్చజెప్పాల్సింది పోయి తమ పిల్లల్ని దండించిన ఉపాధ్యాయుల మీదకే దండెత్తుతున్న సంఘటనలూ జరుగుతున్నాయి. ఇది ఏ మాత్రం భావ్యమో, సమంజసమో విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాలి. ఒక్కొక్కసారి ఉపాధ్యాయులు సైతం తమ గురుతర బాధ్యతను మరచి కొంతమంది పిల్లలపై చీటికీ మాటికీ దండనకు పాల్పడటం సరైంది కిదు. దీని మూలాన కూడా ఆ పిల్లల హృదయాలు గాయపడి వారు నేరస్థులుగా మారే ప్రమాదం వుంది. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ప్రవర్తనను నిత్యం గమనిస్తూ, పర్యవేక్షిస్తూ ఉండాలి. ఏవైనా తమ పిల్లల వ్యవహారశైలిలో మార్పులు చోటు చేసుకుంటే తక్షణమే వారిని సైకాలజిస్టుల దగ్గరకు తీసుకెళ్లి వారి చెడు ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు కృషి సల్పాలి.పిల్లలకు మద్యం, సిగరెట్లు, బీడీలు అమ్మకుండా చర్యలు తీసుకోవడంతో పాటు చైనా, ఆస్ట్రేలియా దేశాల మాదిరిగా పిల్లలకు అశ్లీల సైట్స్, సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్స్ వంటివి అందుబాటులో లేకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఈ బాధ్యత మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భుజస్కంధాలపై వుంది. పిల్లల్లో మానవతా విలువలను పెంపొందింపజేసేలా, తమ పిల్లలకు ఏమైనా చెడు స్నేహాలు, వ్యసనాలు ఉంటే తక్షణమే వాటిని వారు వదిలించుకునేలా చేసే బాధ్యత తల్లిదండ్రులపై వుంది. చెడు పంథాలో వెళుతున్న పిల్లల నడవడికలో మార్పు తెచ్చేందుకు ఒక వైపు తల్లిదండ్రులు, మరో వైపు ఉపాధ్యాయులు కృషి చేయాలి. చీకట్లు కమ్ముకున్న పిల్లల జీవితాల్లో మనమంతా వెలుగులు నింపే ప్రయత్నం చేయడమే కాదుబీ వారికి ఉజ్వల భవిష్యత్‌ను ప్రసాదించేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నం చేయాలి. నేటి పిల్లలు ఓ బాధ్యత గల రేపటి భారత పౌరులుగా ఎదగాలి. విధ్వంసకర శక్తులుగా ఎలాంటి పరిస్థితుల్లో ఎదగకూడదు.

# ముదావహం

ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, అమెరికా పశ్చిమ దేశాలుసహా పలు దేశాలు కట్టకట్టుకుని ప్రత్యర్థికి కొమ్ముకాస్తున్నా%ొ% నేనున్నానంటూ కష్టసమయాల్లో భరోసా ఇచ్చిన విశ్వసనీయ మిత్రదేశం రష్యాతో ఇండియా సంబంధాలు మరింత దృఢం కావడం ఆహ్వానించదగ్గ పరిణామం. మన దేశ రక్షణతోపాటు అనేక రంగాల్లో భరోసా ఇచ్చి, అమెరికా ఆగడాలను నిలువరించేందుకు అండగా నిలిచిన చరిత్ర సోషలిస్టు సోవియట్ యూనియన్‌ది. అనంతర కాలంలో పుతిన్ రష్యా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత%ొ% ఇరు దేశాలు తమ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అధికారికంగా ప్రకటించి ఈ ఏడాది అక్టోబర్‌కు 25 ఏళ్ళు పూర్తి చేసుకోవడం వాటి దృఢ నిశ్చయానికి ప్రతీక. తాజాగా ఢిల్లీ వేదికగా జరిగిన 23వ శిఖరాగ్ర సదస్సులో ఇరు దేశాల ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ముందుకు రావడం ముదావహం. 6,870 కోట్ల డాలర్లుగా ఉన్న ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 10వేల కోట్ల డాలర్లకు తీసుకెళ్లాలన్న ఆకాంక్ష సరైనదే.ప్రధాని నరేంద్రమోడీ అనుంగు మిత్రుడు ట్రంప్ అమెరికాలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారత్ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టయింది. ఉక్రెయిన్‌ను ఎగదోసి రష్యాతో యుద్ధానికి కారణమైన అమెరికా, దాని మిత్ర దేశాలు%ొ% ఆ తరువాత అనేక ఆంక్షలు విధించి, డాలర్‌తో మారకాన్ని స్తంభింపజేశాయి. ఈ తరుణంలో రష్యా రాయితీపై భారత్‌కు ముడిచమురును విక్రయిస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధానికి ఈ వాణిజ్యమే కారణమంటూ కన్నెర్రజేసి, మనదేశంపై 25 శాతం అదనపు సుంకాలు వేయడంతోపాటు అనేక విధాలుగా ట్రంప్ ఆంక్షల చట్రంలో బంధిస్తున్నారు. ఇటువంటి పరిస్థితిని చైనా ధైర్యంగా ఎదుర్కొని, ఎదురుదాడికి దిగడంతో తోకముడిచి కాళ్లబేరానికి వచ్చిన అమెరికా.. మనదేశం విషయంలో ఒత్తిళ్లను మరింతగా పెంచుతూనే ఉంది. వీటికి తలొగ్గి ఈ నెలాఖరుకు ముగిసే ఈ ఏడాది సీజన్ అంతా పత్తిపై 11 శాతం ఇంపోర్ట్ డ్యూటీని ఎత్తివేసింది. తమ పంటకు గిట్టుబాటు ధర రాక గుజరాత్‌లోనే ఏడుగురు పత్తిరైతులు ఉసురుతీసుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో కర్షకులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. సముద్ర ఎగుమతులు ఇప్పటికే నిలిచిపోయి.. ఎగుమతిదారులు లబోదిబోమంటున్నారు. తాజా శిఖరాగ్ర సదస్సులో నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని పుతిన్ హామీ ఇచ్చినా%ొ% మన ప్రధాని నోరుమెదపలేదు. గత కొన్ని నెలలుగా రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లు గణనీయంగా తగ్గుతున్నాయి. ట్రంప్ హూంకరింపులకు భయపడటంతో రక్షణ ఉత్పత్తుల కొనుగోళ్లు 75 శాతం నుంచి 36 శాతానికి పడిపోయాయి. అమెరికా నుంచి ఎన్నడూ లేని విధంగా 10 శాతానికి పెరిగాయి.పుతిన్ పర్యటనలో ఇరు దేశాల మధ్య 11 కీలక ఒప్పందాలు కుదిరాయి. ఆరోగ్యం, ఆహారభద్రత, నౌకాయానం, ఎరువులు, మెరైన్ ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్, ఔషధాలు, విద్య, ఇండియా నుంచి రష్యాకు నిపుణులైన కార్మికుల వలస తదితర అంశాలతో ఒప్పందాలు చేసుకోవడం ఇరుదేశాల మధ్య వాణిజ్య లోటు తగ్గించేందుకు దోహదం చేసేదే. అణు విద్యుదుత్పత్తిపరంగా ఇండియాకు ఇప్పటికే తోడ్పాటు అందిస్తున్న రష్యా %–% రాబోయే రోజుల్లో మరిన్ని న్యూక్లియర్ రియాక్టర్లు, ఇతర అణువిద్యుత్ కేంద్రాల నిర్మాణానికి హామీ ఇవ్వడం, జలాంతర్గాములుసహా ఇతర అంశాల్లో సహకారం ఇస్తానంది. అమెరికాతో పోలిస్తే రష్యాకు మనం చేసే ఎగుమతులు తక్కువ. ఇప్పుడు ఆ లోటు కొంతమేరకైనా భర్తీ చేసేలా ఒప్పందం కుదరడం శుభపరిణామం. ప్రత్యామ్నాయాలు వెతుకుతున్నామని అమెరికాకు సంకేతాలిచ్చినట్లయింది. బ్రిక్స్ సదస్సులో ఇండియా, రష్యా, చైనా కలిసినప్పుడు డెడ్ ఎకానమీ అంటూ ట్రంప్ గంగవెర్రులెత్తారు. ఇండియా మిత్రదేశమని చెబుతూనే ఆపరేషన్ సింధూర్ లాంటి పరీక్షా సమయాల్లో ప్రత్యర్థులకు సహకరించే అమెరికా, పశ్చిమ దేశాలతో అప్రమత్తంగా ఉండటం అత్యవసరం. ఊగిసలాట ధోరణులు మాని, ఇండియా, రష్యా, చైనాలాంటి దేశాలతో కలిసి స్వతంత్ర విదేశాంగ విధానం అనుసరించడమే భారత భవిష్యత్ ప్రయోజనాలకు, దేశ ప్రజల సౌభాగ్యానికి అత్యవసరం.

# ఈ తరాన్ని దారి తప్పిస్తున్న 'వందేమాతరం' వివాదం




సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో కోట్లమంది భారతీయుల గొంతుల్లో ధ్వనించిన వందేమాతర గీతం నేటి పాలకుల మతతత్వ రాజకీయలకు పాచికగా మారడం విషాదం. 'చరిత్రను నిర్మించలేనివారు చరిత్రను వక్రీకరిస్తారు' అన్నది కళ్ళముందు కనిపిస్తున్న సత్యం. గత పదకొండు సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి సాధించలేదు కాబట్టి ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. దీన్ని పక్కదారి పట్టించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు కొత్త అజెండాలు ముందుకు తెస్తున్నారు. తాజాగా దేశం ఎదుర్కొంటున్న రూపాయి విలువ దారుణ పతనం, విమానయాన ప్రయాణాల సంక్షోభం, పంటల గిట్టుబాటు ధరల గురించి చర్చించాల్సిన పార్లమెంట్‌లో 150 సంవత్సరాల నాటి వందేమాతరం గీతాన్ని పాలకులు చర్చనీయాంశం చేసారు. డిసెంబరు 6వ తేదీ (బాబ్రీమసీదు కూల్చివేత దినం)న దేశ ప్రధాని మోడీ మాట్లాడుతూ, 'వందేమాతరం గీతంలోని కొన్ని చరణాలను తొలగించడమే దేశ విభజనకు బీజం వేసింది. విభజన మనస్తత్వం ఇప్పటికీ దేశానికి ఒక సమస్యగా ఉంది' అన్నారు. ఈ తరం ఎదుర్కొంటున్న ఉపాధి, విద్య, వైద్యం, నివాసం లాంటి కనీస అవసరాలు తీర్చలేని పాలకులు రానున్న పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు, మతతత్వ అజెండాను కొనసాగించేందుకు వందేమాతరం అంశాన్ని మరోసారి తెరమీదికి తెచ్చారు.దేశం మొత్తం బ్రిటీష్ పాలన కింద వున్నప్పటికీ అనేక సంస్థానాల కింద దేశ ప్రజలు విభజించబడి వుండేవారు. ప్రజలను ఏకం చేయడం కోసం నాటి రాజకీయ నాయకులు, సంఘ సంస్కర్తలు, రచయితలు, కవులు, కళాకారులు అనేక మార్గాల్లో కృషి చేశారు. అందులో భాగంగా దైవారాధనను ఒక మార్గంగా కొందరు ఎంచుకున్నారు. జాతీయోద్యమ తొలి రోజుల్లో ఇదంతా దేశభక్తిలో భాగంగానే జరిగింది. ఈ నేపథ్యంలోనే 1770 నాటి అతి భయంకరమైన బెంగాల్ కరువు, సన్యాసుల తిరుగుబాటు కథాంశంగా బెంగాల్ కవి బంకించంద్ర ఛటర్జీ 'ఆనంద మఠం' అనే నవలను 1875లో రాసారు. అందులో ఒక సాధువు పాత్ర మాతృభూమిని కాళీ దేవతతో పోల్చి పూజిస్తూ 'బందేమాతరం' గీతాన్ని ఆలపిస్తాడు. (తర్వాతి కాలంలో అది వందేమాతరంగా ప్రసిద్ధి పొందింది) ఈ నవల రాసిన ఏడు సంవత్సరాల తరువాత 1882లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ప్రచురించబడింది. బ్రిటీష్ పాలకులు అనుసరించిన విభజించు, పాలించు కుట్రలో భాగంగా 1905లో బెంగాల్‌ను మతం ఆధారంగా విభజన చేశారు. దీనికి వ్యతిరేకంగా హిందూ, ముస్లింలు పెద్దఎత్తున ఉద్యమించారు. ఈ సందర్భంలో వందేమాతరం ప్రజానినాదంగా మారుమ్రోగింది. ప్రజా ఉద్యమంతో బ్రిటిష్ ప్రభుత్వం బెంగాల్ విభజనను రద్దు చేసుకున్నా– అది ఆశించిన మతతత్వ బీజాలను మాత్రం బలంగా నాటగలిగింది. ఈ పరంపరలో భాగంగా ముస్లింలీగు, హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయక్ సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) అనే మతసంస్థలు ఏర్పడ్డాయి. ప్రజలందరీ ఉమ్మడి నినాదాలు అయిన హిందూ, ముస్లిం భాయి భాయి స్థానంలో కొందరి నుండైనా అల్లాహూ అక్బర్, వందేమాతరం నినాదాలు ముందుకు రావడానికి ఈ మత సంస్థలే కారణమయ్యాయి.స్పష్టమైన జాతీయోద్యమ లక్ష్యాలతో 1920లో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. మత విశ్వాసాలు, ఆచారాల ఆధారంగా ప్రజలను సమీకరించడానికి భిన్నంగా వర్గ ఉద్యమాలు పెరిగాయి. బొంబాయి, కలకత్తా, మద్రాసు లాంటి ప్రాంతాల్లో కార్మిక పోరాటాలు, అనేక సంస్థానాల్లో భూమి, సామాజిక వివక్షపై ఉధృత పోరాటాలు జరిగాయి. ఈ పరిణామం బ్రిటిష్ పాలకులతో పాటు, దేశంలోని భూస్వామ్య, ధనాఢ్య వర్గాలను కలవరపాటుకు గురిచేసింది. ఈ వర్గాలు మత సంస్థలకు పెద్దఎత్తున విరాళాలు ఇచ్చి పెంచి పోషించాయి.'వందేమాతర' వివాదంవందేమాతర గీతం సుమారు 1900 సంవత్సరం వరకు "అమ్మా, నీకు నమస్కరిస్తున్నాను" అనే శీర్షికతోనే పిలవబడేది. మతతత్వ రాజకీయ సమీకరణలు పెరిగేకొద్దీ ప్రతి అంశం హిందూ, ముస్లింల మధ్య ఘర్షణలకు దారితీసింది. 1937లో లక్నోలో జరిగిన ముస్లిం లీగ్ 25వ సమావేశంలో 'ఈ గీతం విగ్రహారాధనతో కూడినదని, ఇది ఇస్లామిక్ విశ్వాసాలకు భిన్నమైందని, భారతదేశంలో నిజమైన జాతీయవాదం పెరుగుదలను ఇది ఖచ్చితంగా దెబ్బతీస్తుంది' అని తీర్మానించింది. ఆ తరువాత కొద్ది నెలలకు నెహ్రూ అధ్యక్షతన 1937 అక్టోబర్ 26న కలకత్తాలో సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 'జాతీయ సమావేశాల్లో వందేమాతరం ఎక్కడ పాడినా, మొదటి రెండు చరణాలను మాత్రమే పాడాలి' అని తీర్మానించింది. మహమ్మద్ ఆలీ జిన్నాను బుజ్జగించేందుకు నెహ్రూ ఈ పని చేసారని విమర్శిస్తున్న ప్రధాని మోడీ ఈ చరణాలను ఎంపిక చేసింది రవీంద్రనాథ్ ఠాగూర్ అనే విషయాన్ని మాత్రం కావాలనే మరుగు పరుస్తున్నారు. జాతీయ కాంగ్రెసు సమావేశంలో మొట్టమొదటిసారి 1896లో రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గీతాన్ని ఆలపించినప్పుడు ఆ సమావేశానికి అధ్యక్షుడు రహమతుల్లా సయానీ అనే విషయాన్ని గుర్తించాలి. జాతీయోద్యమ నాయకుల మధ్య సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై తీవ్రమైన విబేధాలు, చర్చలు, రాజీలు జరిగాయి. వ్యక్తిగతంగా మహాత్మాగాంధీ– అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్– గాంధీ, గాంధీ– నెహ్రూ, నెహ్రూ– పటేల్‌ల మధ్యబీ రాజకీయంగా కాంగ్రెసు– కమ్యూనిస్టు పార్టీల మధ్య అనేక అంశాలపై విబేధాలు వచ్చాయి. బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుండి దేశాన్ని విముక్తి చేయాలనే ఉమ్మడి లక్ష్యం సాధనకు ఇవి ఆటంకం కాకుండా తాత్కాలికంగా అనేక మధ్యే మార్గాలను అనుసరించారు. జాతీయోద్యమ చరిత్రలో ఇలాంటి సంఘటనలు అనేకం వున్నాయి. అందులో వందేమాతర గీతం కూడా ఒకటి.మతతత్వ రాజకీయాల కోసం నేడు ఈ అంశాన్ని వివాదాస్పదం చేస్తున్న శక్తులే జాతీయోద్యమంలో క్షమాభిక్షలు కోరిన విషయాలు ఆధారాలతో సహా బట్టబయలు అయ్యాయి. నాడు సామ్రాజ్యవాదం అనుసరించిన విభజించు పాలించులో భాగంగా సృష్టించిన మతతత్వాన్ని నేటికీ కొనసాగాలని ఈ శక్తులు కోరుకోవడమే జాతీయోద్యమ స్ఫూర్తికి విరుద్ధం. ఇలాంటి విషయాలపై ప్రజల దృష్టిని మళ్లించి దేశ సంపదను, సహజ వనరులను దేశీయ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడంలో భాగంగానే– వందేమాతరం లాంటి సున్నిత అంశాలు పదేపదే వివాదాస్పదం అవుతున్నాయి. మతోన్మాదం ద్వారా లబ్ధి పొందాలనుకునే హిందూత్వ శక్తులు, ముస్లిం ఛాందసవాదులు ఇలాంటి అనేక అంశాలను వివిధ సందర్భాల్లో రెచ్చగొడుతూ, ప్రజల ఐక్యతను దెబ్బ తీసే ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. 2009లో ఉత్తరప్రదేశ్‌లోని దేవ్‌బంద్‌లోని జమియత్ ఉలామా–ఇ–హింద్ ముస్లింలు జాతీయ గీతాన్ని పాడవద్దని కోరుతూ ఫత్వా జారీ చేసారు. ఈ ఫత్వాను నసీరుద్దీన్ షా, జావేద్ అక్తర్, షబానా అజ్మీ, సయీద్ అక్తర్ మీర్జా వంటి 100 మందికి పైగా ముస్లిం పండితులు, నటులు, రచయితలు వ్యతిరేకిస్తూ ప్రకటన చేశారు. 1992–93 మధ్య ముంబైలో జరిగిన మతఘర్షణల సందర్భంగా హిందూత్వవాదులు 'ఈజ్ దేశ్ మే రహ్నా హై తో వందే మాతరం కహ్నా హౌగా' (మీరు ఈ దేశంలో నివసించాల నుకుంటే వందేమాతరం పాడాలి) అని నినాదాలు చేశారు.చరిత్రలో మాసిపోయిన గాయాలను రగిలించడం కాదు నేటి తరానికి కావలసింది. ఉన్నత విద్య, మెరుగైన వైద్యం, పౌష్టికాహారం, భద్రతతో కూడిన ఉపాధి, కుల, మత, లింగ వివక్షలు లేని మంచి భవిష్యత్తు కావాలి. అందుకు పాలకుల విధానాలు తోడ్పడాలి. ప్రజావ్యతిరేక పాలకులపై పొరుగు దేశాల్లో ప్రజాగ్రహం చూసి అయినా మన దేశ పాలకులు గుణపాఠం నేర్చుకోవాలి.

# 'ఉపాధి' ఉసురు తీస్తున్న ఎన్‌డిఏ

స్వాతంత్ర్యానంతరం గ్రామీణ పేదల కోసం వచ్చిన అతి కొద్ది చట్టాల్లో ఉపాధి హామీ చట్టం ఒకటి. ఈ చట్టం బాగా అమలు జరిగిన చోట పేదల వలసలు తగ్గాయి. కొనుగోలు శక్తి పెరిగింది. భూస్వామ్య వర్గాలతో పేదలకు బేరమాడే శక్తి వచ్చింది. వెరసి భారత ఆర్థిక వ్యవస్థ కుదేలు కాకుండా కొంత నిలబె ట్టగలిగింది. ఈ చట్టం యొక్క ప్రాధాన్యతను భారతదేశంలో అనేకమంది ఆర్థికవేత్తలు, మేధావులు కొనియాడారు. ప్రపంచ బ్యాంకు సైతం ప్రశంసించిందంటే ఈ చట్టం యొక్క ప్రాధాన్యత విదితమవుతుంది.గ్రామీణ పేదలకు పని లేని సమయంలో పని చూపించి పస్తుల నుంచి కాపాడడానికి ఉపాధి హామీ చట్టం దోహదపడింది. మన రాష్ట్రంలో లక్షలాది ఎకరాల సన్న, చిన్న కారు రైతుల భూములు అబివృద్ధి కావడానికి ఉపకరించింది. చదువుకున్న లక్షలాదిమంది యువతీ యువకులకు కొంత ఉపాధి చూపించగలిగింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన పాలకులే పీక నొక్కడానికి పూనుకున్నారు.2005లో చట్టం రూపుదిద్దుకున్నప్పుడు పేదలకు ఉపయోగ పడే అనేక అంశాలను చేర్చారు. గ్రామీణ ప్రాంతంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ఎవరైనా ఈ జాబు కార్డు పొందవచ్చు. కార్డు పొందిన ప్రతి కుటుంబం ఏడాదికి వంద రోజులు పని చేయవచ్చు. చేసిన పనికి వారం వారం వేతనాలు చెల్లించాలి. పనిచేసే చోట మంచినీళ్లు, నీడ, 5 మంది పిల్లలు ఉంటే %–% ఒక ఆయాను ఏర్పాటు చేయాలి. ఆ నియామకంలో ఒంటరి మహిళలకు, వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించింది. గ్రామీణ ఉపాధి నిధులను 90% వ్యవసాయ కార్మికులకు, 10 శాతం మాత్రమే మెటీరియల్ వర్క్‌కు కేటాయించాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లో యంత్రాలను ఉపయోగించరాదు. కాంట్రాక్ట్ విధానం నిషేధం ఈ చట్టాన్ని గడిచిన పదేళ్లుగా ఎన్డీఏ ప్రభుత్వం నీరుగారుస్తూ వచ్చింది. బడ్జెట్లో కేటాయింపులు తగ్గింపు మొదలు అనేక మార్పులు చేర్పులు చేసింది. 10 శాతం ఉన్న మెటీరియల్ కాంపోనెంటును 40 శాతానికి పెంచింది. యంత్రాలు ఉపయోగించరాదన్న రాజీ లేని సూత్రాన్ని ఎత్తేసి యంత్రాలను ప్రవేశపెట్టింది. సిమెంటు రోడ్లు, పక్కా భవనాలు పేరుతో కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు దోచుకోవడానికి అవకాశం కల్పించింది. ఈ పనిలో రోజువారీ వేతనం కాకుండా క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) ఎంత పని చేస్తే అంత వేతనం వచ్చేది. ఎండాకాలంలో నేల గట్టిగా ఉండడం వల్ల 20 నుంచి 40% అదనంగా సమ్మర్ అలవెన్స్ కల్పించి కూలీలకు వేతనాలు గిట్టుబాటు అయ్యేవి. పీస్ రేటు వల్ల కూలీలు తెల్లవారకముందే ఉపాధి హామీ పనులకు వెళ్లి చేయగలిగినంత చేసి ఇంటికొచ్చిన తర్వాత తమ సొంత పొలంలోనూ లేదా తమ జీవనం కోసం ఇతర పనికి వెళ్లి పొట్ట పోసుకునేవాళ్లు. తద్వారా రెండు రకాల ఉపయోగం జరిగేది.గత మూడేళ్ళుగా మోడీ



ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో భారీగా నిధులు తగ్గించింది. రూ.194 వేతనాలు ఉన్నప్పుడు కేంద్ర బడ్జెట్లో రూ.80 వేల కోట్ల నుండి లక్ష పది వేల కోట్లు కేటాయించింది. ఆనాడు సుమారుగా ఐదున్నర కోట్ల కుటుంబాలు దేశవ్యాప్తంగా పనిచేశాయి. నేడు రోజు వేతనం మన రాష్ట్రంలో 217 రూపాయలు. ఈ లెక్కన కేంద్ర బడ్జెట్లో సుమారు రెండు లక్షల కోట్లు కేటాయించాలి. కానీ ఈ ఏడాది మరింత తగ్గించి రూ.81 వేల కోట్లకు కుదించారు. ఈ కారణంగా మన రాష్ట్రంలోనే 17 లక్షల కుటుంబాలు సుమారు 3 కోట్ల పనిదినాలను కోల్పోయాయి. గతంలో 100 రోజులు చేసిన కుటుంబాలు 15 శాతం ఉంటే నేడు 4 శాతానికి మించి లేవు. అవినీతి జరుగుతుందనే నెపంతో మన రాష్ట్రంలో 82 లక్షల జాబుకార్డులు ఉంటే గ్రామంలో నివాసం లేరని నెపంతో వలసబోయిన కూలీల కార్డులను, ఏడాదికి పది రోజులు మించి పనిచేయని కూలీల కార్డులను, ఇంకా రాజకీయ కారణాలతోనూ తొలగించింది. సుమారు 40 లక్షల మంది కార్మికులకు పని ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్డులను రద్దు చేశాయి. దీనివల్ల ఆయా పేద కుటుంబాలు రూ.630 కోట్లను నష్టపోయాయి.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం,డిసెంబర్19,2025

# కాటారం లో ఘోర రోడ్డు ప్రమాదం ఒకరి మృతి





జయశంకర్ భూపాలపల్లి, కాటారం డిసెంబర్ 18:భూపాలపల్లి జిల్లా కాటారం, మలహర్ రావు మండలాల మధ్య ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.. స్థానికుల వివరాల ప్రకారం గురువారం సాయంత్రం సమయాన ఒక బైక్ పై ముగ్గురు వ్యక్తులు వల్లంకుంట నుండి కాటారం వైపు వెళ్తుండగా లారీ వాహనాన్ని కొండంపేట క్రాస్ వద్ద అదిగమించపోయి, అంతలోనే ఎదురుగా వస్తున్నా బొలెరో వాహనం ఢీ కొట్టడంతో తలకి తీవ్ర గాయం అవడంతో అక్కడిక్కడే మంథని గణేష్ (22) మృతి చెందాడు. మధ్యలో కూర్చున్న వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండడం తో వరంగల్ ఎమ్ జి ఎమ్ కి తరలించారు. మూడో వ్యక్తి కి చిన్న గాయలతో బ్రతికి బయటపడ్డాడని తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గరీబ్ నవాజ్ సర్కార్ 815వ ఉర్స్ సందర్భంగా డాక్టర్ సి. లక్ష్మారెడ్డి నివాసం నుంచి ఘిలాఫ్ ముబారక్ రవాణా

జడ్చర్ల డిసెంబర్ 18హజ్రత్ సయ్యద్ ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తీ అజ్మీరీ (గరీబ్ నవాజ్ సర్కార్) 815వ ఉర్స్ షరీఫ్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఆరోగ్య మంత్రి, మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి నివాసం నుండి గురువారం భక్తిశ్రద్ధలతో ఘిలాఫ్ ముబారక్ను రవాణా చేశారు.ఘిలాఫ్ ముబారక్ రవాణాకు ముందు మహ్మద్ సుల్తాన్ చిష్తీ మర్జాయీ ప్రత్యేక దువా, ఫాతిహా పఠనం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శాంతి, ఐక్యత, సుఖసమృద్ధులు కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మహ్మద్ అలీ దానిష్ (మాజీ డిప్యూటీ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, బాదేపల్లి),పీ. మురళి (మాజీ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ),తొలి ముడా డైరక్టర్ లు శ్రీకాంత్,ఇంతియాజ్ అబ్దుల్ ముకీత్, ఖ్వాజా ఇమ్తియాజ్, అజీర్నద్దీన్, అయూబ్, మహ్మూద్, తదితరులతో పాటు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు గరీబ్ నవాజ్ సర్కార్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం చివరలో గరీబ్ నవాజ్ సర్కార్ బారగాహ్‌లో ఉర్స్ ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



# ప్రజాభద్రతే లక్ష్యంగా జిల్లా పోలీస్ కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలి






**- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్..**

మహబూబాబాద్, 18,డిసెంబర్, క్రైం రిపోర్టర్ (గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్త్ లో విధులు నిర్వహించిన పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలు, సిబ్బందికి రివార్డులు అందచేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విజయవంతంగా పూర్తి అయిన నేపథ్యంలో టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డా. శబరీష్ అందరూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లా పోలీసింగ్ కార్యాచరణ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. ప్రజా పిటిషన్లు, ఫిర్యాదుల పరిష్కారం, నివారణాత్మక పోలీసింగ్, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ అంశాలపై సమీక్షించారు. సైబర్ నేరాలు, (పి ఓ సి ఎస్ ఓ) కేసులు, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఎస్పీ సూచించారు అలాగే సీసీటీవీ సర్వైలెన్స్, (సీసీటీఎన్) ఎస్ వంటి ఆధునిక సాంకేతికత వినియోగం, మద్యం మత్తులో వాహనాల నడపడం, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ ఉల్లంఘనలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, వాహనాలు నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆటో, టాక్సీ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు ఆస్తి నేరాలు, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, జూదం, ఆర్థిక మోసాలు, భూవివాదాలు, చట్టసువ్యవస్థ సమస్యలు, రైతులకు సంబంధించిన యూరియా పంపిణీ వంటి అంశాల్లో ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారుపోలీస్ సిబ్బంది ప్రవర్తన, క్రమశిక్షణ, బాధ్యతతో పాటు దర్యాప్తు ప్రక్రియలు మరియు కోర్టు మానిటరింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు అనంతరం మూడు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తిచేసినందుకు గాను జిల్లా ఎస్పీ డా. శబరీష్ పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఎన్నికల విధుల్లో నిబద్ధతతో, సమర్థవంతంగా విధులు నిర్వహించిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ ఎన్నికల బందోబస్తు, భద్రతా చర్యల్లో విశిష్ట సేవలు అందించిన అన్ని స్థాయిల పోలీస్ సిబ్బందికి రివార్డులను మంజూరు చేశారు. టీమ్ వర్క్ వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# పల్లె పోరులో విజయం సాధించిన బీసీలకు కృతజ్ఞతలు...జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్

జడ్చర్ల డిసెంబర్ 18, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన బీసీ సర్పంచులకు, ఉప సర్పంచులకు, వార్డు మెంబర్లకు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ శుభాకాంక్షలు తెలియజేశారు..

బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో బీసీ సమాజ్ బాధ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ భావజాలం గ్రామ గ్రామాన, వాడ వాడలా విస్తరించేలా బీసీ కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల పోరాటాల ఫలితంగా మూడు విడతల్లో జరిగిన పల్లెపోరులో ఘన విజయం సాధించటం తో పాటు జనరల్ స్థానాలలో 50 శాతానికి పైబడి విజయం సాధించిన బీసీ సర్పంచులకు,వార్డు మెంబర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వం బీసీలను మోసం చేస్తూ 42 శాతం ఇస్తామని ప్రకటించి 17 శాతం ఇచ్చిన ఈరోజు 50 శాతానికి పైబడి గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటించి 17%తోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిన ప్రభుత్వానికి ఒక ఆత్మగౌరవ ఉద్యమంగా, తెలంగాణ ముఖచిత్రాన్ని నిర్ణయించే ఎన్నికలుగా భావించిన బీసీలు అత్యధిక స్థానాలు గెలిచి గుణపాఠం చెప్పారన్నారు.




సర్పంచ్ ఎన్నికల్లో బీసీల గెలుపులను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో జరగబోవు ఎంపీటీసీ ,జడ్పిటిసి ఎన్నికల్లో అన్ని పార్టీలు ఎక్కువ సీట్లు ఇవ్వాలని లేనిపక్షంలో సర్పంచ్ ఎన్నికల తరహాలోనే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా బీసీలు తమ ప్రతాపాన్ని చూపెట్టి అత్యధిక స్థానాలు గెలుపే ధ్యేయంగా ముందుకు వెళ్లి తమ బలాన్ని అన్ని పార్టీలకు చూపెట్టి బీసీల రాజ్యాధికార దిశగా ముందుకు వెళ్తామని శ్రీనివాస్ సాగర్ అన్నారు.

కార్యక్రమంలో బీసీ సమాజ్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పాలమూరు వెంకటేష్ గౌడ్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి శేఖర్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ చిట్లపల్లి దుర్గేష్ పాల్గొన్నారు..

# సర్పంచులను చంపింది మీరు కాదా కేటీఆర్..

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

జడ్చర్ల డిసెంబర్ 18, )ఇరిగేషన్ బిల్లులు ఇచ్చి సర్పంచుల బిల్లులు పెండింగ్ లో పెట్టలేదామీరు బిల్లులు ఇవ్వనందుకు చాలా మంది సర్పంచులు చచ్చిపోలేదా?లిపాడి కౌశిక్ రెడ్డి ఎమోషనల్ బ్లాక్ మెయిల్ కు బ్రాండ్ అంబాసిడర్ఆయన్ని ఆదర్శంగా తీసుకొని ఛస్తామని బెదిరించి మీ వాళ్లు ఓట్లు అడిగారుఛస్తామని బెదిరించి గెలిచిన వారికి నిధులివ్వకుండా చంపుతానన్నానుకేటీఆర్ విమర్శలపై స్పందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి రాష్ట్రంలో సర్పంచులను చంపింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని,కమీషన్ల కక్కుర్తితో వేల కోట్ల రుపాయల ఇరిగేషన్ బిల్లులను చెల్లించిన బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల బిల్లులను చెల్లించకపోవడంతో అనేక మంది సర్పంచులు గుండెపోటుతో మరణించారని, కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారనే విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో సర్పంచులను చంపింది మీరు కాదా కేటీఆర్ అని ఆయన నిలదీసారు. పంచాయితీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో గురువారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. తాను ఎన్నికల ప్రచార సమయంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చంపుతామని బెదిరిస్తున్నారంటూ



టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై అనిరుధ్ రెడ్డి స్పందిస్తూ, సర్పంచులను చంపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేటీఆర్ గుర్తించాలని కోరారు. అయితే ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసినా రాష్ట్రంలో బీఆర్ఎస్ 10 శాతం సర్పంచ్ స్థానాలను కూడా నేరుగా గెలుచుకోలేకపోయిందని ఎద్దేవా చేసారు. ఇండిపెండెంట్లు గెలిచిన స్థానాలను కూడా తమ ఖాతాలో వేసుకొని జబ్బలు చరుచుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలను అనిరుధ్ రెడ్డి ఎద్దేవా చేసారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ ఇచ్చిన తీర్పు విషయంగా మాట్లాడటానికి ఆయన నిరాకరించారు.

# రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసిన నూతన గ్రామ సర్పంచ్ జన్నె రవీందర్





వేలేరు డిసెంబర్ 18 )హన్మకొండ జిల్లా వేలేరు మండలం కన్నారం గ్రామం సర్పంచ్ జన్నె రవీందర్ నూతన గ్రామ సర్పంచ్ ఎన్నికైన సందర్భంగా సర్పంచ్ రవీందర్ హుస్నాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మంత్రి సర్పంచ్ రవీందర్ కి కాంగ్రెస్ కండువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెప్యాల బుచ్చమ్మ, వార్డ్ మెంబర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు మాచర్ల, చందర్, ఎలబోయిన కొమురయ్య, మద్దిక మల్లయ్య రజాక్ పాషా, రుద్రారపు నరేష్,సురేష్, జె,శ్రీధర్ , కృష్ణారెడ్డి, కె,రాములు, కె, ఎల్లయ్య,కన్నారం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున వెళ్లడం జరిగింది.

# జనసేన పార్టీ మీటింగ్‌కి వెళ్లిన జడ్చర్ల జనసేన నాయకులు

జడ్చర్ల డిసెంబర్ 18, జడ్చర్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లో జనసేన పార్టీ మీటింగ్ సమావేశం కు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్చర్ల 4 వ వార్డులో ఉన్న టీటీడీ కళ్యాణ మండపం గురించి టీటీడీ బోర్డు సభ్యులు జనసేన పార్టీ నాయకులు మహేందర్ రెడ్డిని కలిసి మాట్లాడటం జరిగింది. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ జడ్చర్ల పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాలని రాష్ట్ర నాయకులు సూచించడం జరిగింది. ఈ కార్యమామంలో జడ్చర్ల జనసేన నాయకులు అమరవాది ప్రభు, సంజయ్, లక్ష్మీనారాయణ, స్వామి, రాజు, శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# గెలిచిన సర్పంచ్ కి సన్మాన చేసిన ఎంబి బాలకృష్ణ

జడ్చర్ల డిసెంబర్ 18 జడ్చర్ల మండలం లోని సీకర్గాని పల్లె గ్రామ సర్పంచ్ గా రాధిక (తిరుపతయ్య) ఎన్ని కైన సందర్భంగా గురువారం నాడు వారి స్వ గ్రుహం లో మహిళా నాయకురాలుకేఅంజలమ్మశాలువాతో సన్మానించినారు ఇట్టి కార్యక్ర మంలో పాల్గొన్న వారు వాల్మీకి మేధావులఫోరం రాష్ట్రకన్వీనర్ యంబి బాలకృ ష్ణ,రాష్ట్రవాల్మీకి నాయకులు తిరుపతయ్య, జిల్లా వాల్మీకి నాయకులు చెన్నయ్య పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రామగుండం కార్పొరేషన్ పరిధిలో విస్తృతంగా పర్యటించిన**

**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్**



రామగుండం డిసెంబర్ 18,స్)నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో..రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్తృతంగా పర్యటించారు. గోదావరిఖని లోని సమ్మక్క-సారలమ్మ గద్దెలు,స్మశాన వాటిక, అశోక్ నగర్ లోని గర్ల్స్ హై స్కూల్,గౌతమ్ నగర్ లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రామగుండం చౌరస్తా వద్ద నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని సమ్మక్క- సారలమ్మ గద్దెల వద్ద సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని,మున్సిపల్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సింగరేణితో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అన్నారు. గోదావరిఖని నది ఒడ్డున ఉన్న స్మశాన వాటిక అభివృద్ధి కోసం డి పి ఆర్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.అశోక్ నగర్ లోని గర్ల్స్ హై స్కూల్ అభివృద్ధి కోసం కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని,డిజైన్ ప్రకారం అభివృద్ధి పనులను నెల రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గౌతమ్ నగర్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు వేగం పెంచాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం చౌరస్తా వద్ద చేపట్టిన ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో..జిల్లా కలెక్టర్ వెంట అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,గురు వీర,ఈఈ రామన్ఆర్%డ% బి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం,డిసెంబర్19,2025

# భవిష్యత్తు గెలుపుకు భువనగిరి ఖిల్లా పునాది కావాలి





మొదటిపేజీ తరువాయి..

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: డిసెంబర్ 17()అధికారం కోల్పోయిన చోటనే పూర్వవైభవం పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా,నేడు భువనగిరిలో 56 మంది,ఆలేరులో 74 మంది,మునుగోడులో 15 మంది,తుంగతుర్తిలో 9 మంది,నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లా వ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ వికృత రాజకీయంపై నిప్పులు...

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. నూతనకల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం,నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ గారు ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. అధికారులు కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తూ, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను దొంగతనంగా ఓడించే ప్రయత్నం చేస్తున్నారని, 150కి పైగా గ్రామాల్లో జరుగుతున్న ఈ అన్యాయంపై కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

### అభివృద్ధి ముసుగులో ఫిరాయింపులు– సిగ్గులేని రాజకీయం...

పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గు లేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు సూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ... ఫిరాయింపులు కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు.

### రేవంత్ రెడ్డి అబద్ధాల పాలన...

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని,కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు. తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రైతుబంధు రాక రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తినే పళ్లెంలో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు.

### జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి...

వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని,భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ బి-ఫామ్ మీద జరిగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు తిరుగులేని విజయం అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు,పింఛన్లు ఎవరి అత్త సొమ్ము కాదని,అవి రాజ్యాంగబద్ధంగా ప్రజలకు అందాల్సిన హక్కులని, ఏ ఎమ్మెల్యే వాటిని ఆపలేడని భరోసా ఇచ్చారు.

### కేసీఆర్ హయాంలో అద్భుత ప్రగతి – సాక్ష్యంగా నిలిచిన ప్రాజెక్టులు...

గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ,ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సాధించిన అభివృద్ధిని కేటీఆర్ వివరించారు. "ఒక్క మెడికల్ కాలేజీ లేని నల్గొండలో నేడు మూడు మెడికల్ కాలేజీలు,నర్సింగ్ కాలేజీలు వచ్చాయి. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని 1800 కోట్లతో ప్రపంచస్థాయి అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ గారిదే. మిషన్ భగీరథ ద్వారా ఫ్లోరోసిస్ పీడను పోగొట్టి ఇంటింటికీ కృష్ణా,గోదావరి జలాలు అందించాం. 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు ద్వారా 73 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో వేసిన చరిత్ర మనది. మిషన్ కాకతీయ,డంప్ యార్డులు, వైకుంఠధామాలు,పల్లె ప్రకృతి వనాలతో మన పల్లెలను జాతీయ స్థాయిలో 30 శాతం అవార్డులు గెలుచుకునేలా తీర్చిదిద్దిన ఏకైక నాయకుడు కేసీఆర్" అని ఆయన గర్వంగా ప్రకటించారు.

### కాంగ్రెస్ వేధింపులు – సర్పంచుల పోరాట స్ఫూర్తి..

సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ ప్రతినిధులను కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తోందని,దీనికి భయపడాల్సిన పనిలేదని కేటీఆర్ భరోసా ఇచ్చారు."కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనియ్యం,పింఛన్లు ఆపుతాం అని బెదిరిస్తున్నారు. ఇవేమీ మీ అత్త సొత్తో,అబ్బ సొత్తో కాదు..అవి ప్రజల హక్కులు. రాజ్యాంగం ప్రకారం సర్పంచ్‌లకు ఉన్న అధికారాల ముందు ఏ ఎమ్మెల్యే ఆటలు సాగవు. నూతనకల్ మండలం లింగంపల్లిలో మన కార్యకర్త మల్లయ్య యాదవ్‌ను చంపినా,నల్గొండలో యాదగిరిపై అమానవీయంగా దాడి చేసినా మనోళ్లు మొక్కవోని ధైర్యంతో నిలబడ్డారు. అధికార దుర్వినియోగంతో రీకౌంటింగ్ పేరిట మన గెలుపును దొంగిలించిన 150 గ్రామాల్లో కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తాం.మీరు ధైర్యంగా ఉండండి,పార్టీ మీకు అండగా ఉంటుంది అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి,గొంగిడి సునీత,గాదరి కిషోర్ కుమార్,చిరుమర్తి లింగయ్య,బూడిద బిక్షమయ్య గౌడ్,పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా స్థాయి ముఖ్య నాయకులు,వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవిడే మహేందర్‌ను సన్మానించిన కేటీఆర్



యాదగిరిగుట్ట,డిసెంబర్18యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామ నూతన సర్పంచ్ గా బీఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికైన కవిడే మహేందర్ కు గురువారం కేటీఆర్ చేతుల మీదుగా సన్మానం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా బహుపేట నూతన సర్పంచ్ గా బీఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికైన కవిడే మహేందర్ కు పూలమాలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

## ఇరుముడి కట్టుకొని శబరిమల బయలుదేరిన అయ్యప్ప స్వాములు



భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 18 ) :- అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టి మండలం రోజులు పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు గురువారం ఇరుముడి కట్టుకొని శబరిమలై బయలుదేరి వెళ్లారు. పోచంపల్లి పట్టణంలోని ముక్తాపూర్ గ్రామంలో ప్రసిద్ధ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్త ఆంజనేయస్వామి దేవస్థానంలో ఇనుముడి కట్టుకొని శబరిమల యాత్రకు వెళ్లారు. గురుస్వామి సిద్ధగోని పాండు, గొల్లనుకొండ సురేందర్ ఆధ్వర్యంలో 20 మంది అయ్యప్ప స్వామి దీక్షాపరులు అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గుండ్ల బాలశంకర్, కొండమడుగు విజయభాస్కర్, కొండమడుగు మధు, కొండమడుగు రాజు, సన్న మల్లేష్ తదితరులు ఉన్నారు..

## పల్లెర్ల గ్రామ ఎంపీటీసీ రేసులో స్వతంత్ర అభ్యర్థి ముద్దసాని వెంకటేష్ గౌడ్

### - ఓటర్ల మదిలో ముద్దసాని వెంకటేష్ సేవలు



ఆత్మకూర్ (ఎం) డిసెంబర్ 18(పల్లెర్ల గ్రామ ఎంపీటీసీ భారీలో స్వతంత్ర అభ్యర్థి ముద్దసాని వెంకటేష్ రేసులో ఉన్నాడు మాజీ సైనికులు దేశానికి సేవ చేసి గ్రామానికి కూడా తన వంతు సేవ చేయాలనీ ముందడుగు వేస్తున్నారు యువతకు భరోసాగా ఉంటూ గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తూ ఉన్నారు రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో భరిలో ఉన్నారు ఓటర్ల మదిలో ముద్దసాని వెంకటేష్ మంచితనం మానవత్వం బలంగా ఉన్నాయి

## లింగరాజుపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన యెర్ర సోమిరెడ్డిని సన్మానించినసన్మానించిన కేటీఆర్



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 18గామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన యెర్ర సోమిరెడ్డిని మాజీ పురపాలక శాఖ మంత్రి శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామారావు యెర్ర సోమిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి షీల్డ్ అందజేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బుడిద బిక్ష్మయ్య నన్ను సన్మానించడం సంతోషంగా ఉంది వారిని ఆదర్శనంగా తీసుకొని లింగరాజుపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా నాకు ఓట్లు వేసిన లింగరాజుపల్లి గ్రామ ప్రజలకు ఎన్నికల్లో నా గెలుపుకై కృషి చేసిన కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో నూతన వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ నాగుల సత్యనారాయణ



ఆత్మకూర్ (ఎం) డిసెంబర్ 18 ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు హైదరాబాదులో నీ ఆర్కే నగర్ లో నివసిస్తున్న ఇంద్రాల రామ నర్సయ్య మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించిన పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ పరామర్శించి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు యమగాని నరసింహ ఇంద్రాల రేణుక రాములు ఇంద్రాల అంజయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల ఆనంద్ యాదవ్ అమరేంద్ర చారి ఇంద్రాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాకలో ఫర్టిలైజర్ యాప్‌పై అవగాహన సమావేశం ఏర్పాటు



ఆలేరు డిసెంబర్ 18 ఆలేరు మండలంలోని కొలనుపాక రైతు వేదికలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యేక ఫర్టిలైజర్ యాప్‌పై అవగాహన వీడియో కాన్ఫరెన్స్ సమావేశం జరిగింది. రాష్ట్రస్థాయిలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి నిర్వహించిన ఈ సమావేశానికి కొలనుపాక రైతు వేదిక నుండి వ్యవసాయ శాఖ అధికారులు,ఎరువుల డీలర్లు పాల్గొన్నారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత తీసుకురావడం మరియు గత సీజన్లో యూరియా పంపిణీలో ఎదురైన సమస్యలను నివారించడమే లక్ష్యంగా ఈ యాప్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ డిసెంబర్ 20వ తేదీ నుంచి ఫర్టిలైజర్ యాప్ అందుబాటులోకి వస్తుందని,అదే తేదీ నుంచి యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే నిర్వహించబడతాయని తెలిపారు. రైతులు,డీలర్లు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్,టెక్నికల్ ఏవో సుజాత,ఆలేరు మండలం ఏఈవోలు,ఎరువుల దుకాణాల డీలర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేత

### - విద్యార్థులకు అన్ని విధాలుగా తరుణ్ ఫౌండేషన్ అండగా ఉంటుంది
### - తరుణ్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రం లావణ్య నర్సింహా







ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 18 పల్లెర్ల గ్రామానికి చెందిన గుర్రం తరుణ్ 7వ వర్ధంతి సందర్భంగా పాఠశాలలో చదువుతున్న అన్ని తరగతుల విద్యార్థుల మొదటి ర్యాంక్ ఉన్న విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను తరుణ్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రం లావణ్య నర్సింహా చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది వారు మాట్లాడుతూ తరుణ్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని వాహనాలు డ్రైవింగ్ చేసేసమయం హెల్మెట్ ధరించాలని సూచించారు నిరుపేద విద్యార్థులకు చదువుకోడానికి ఆర్థిక సహాయం కూడా అందజేస్తామని అన్నారు అనంతరం నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు విద్యార్థులకు తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సర్పంచ్ మంజుల నర్సింహా మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తాసందీప్ వెంకటేష్ శ్రీనివాస్ మహేష్ రమేష్ రాజు వినోద్ లక్ష్మమమ్మ నిర్మల పాఠశాల ఉపాధ్యాయులు నూతన వార్డు సభ్యులు గ్రామ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం,డిసెంబర్19,2025



## అసభ్యకర కంటెంట్‌ను ప్రోత్సహించొద్దు

ఏఐలో సృష్టిస్తున్న అసభ్యకర కంటెంట్‌ను ప్రోత్సహించొద్దంటూ హీరోయిన్ శ్రీలీల కోరింది. శ్రీలీల బాత్‌రూం ఫొటోలంటూ నెట్టింట చక్కర్లు కొడుతున్న పోస్టులపై ఆమె స్పందించింది. అవి ఏఐ సహాయంతో మార్ఫింగ్ చేసిన డీప్ ఫేక్ ఫొటోలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా భావోద్వేగభరితమైన పోస్ట్ పెట్టింది శ్రీలీల. "అర్థరహితమైన కంటెంట్‌ను ప్రోత్సహించవద్దని సోషల్ మీడియా వినియోగదారులందరినీ నేను చేతులు జోడించి వేడుకుంటున్నా.టెక్నాలజీని వాడుకోవడం వేరు, దాన్ని వేధించడానికి ఉపయోగించడం వేరు. సాంకేతికత అనేది మన జీవితాలను మెరుగుపరచాలి కానీ, ఇలా ఇబ్బందుల్లోకి నెట్టకూడదు. కళను వృత్తిగా ఎంచుకున్నా సరే, ప్రతి అమ్మాయి ఒకరి కూతురో, సోదరో లేదా స్నేహితురాలో అన్న విషయం మర్చిపోవద్దు.

# తెలుగు సినిమాలో ప్రతీది గొప్పగా ఉంటుంది

రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్న చిత్రం 'ఛాంపియన్'. ప్రదీప్ అద్వైతం దర్శకత్వంలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఈ సందర్భంగా కథానాయకి అనస్వర విలేకరులతో సినిమా విశేషాలు పంచుకున్నారు.వైజయంతి మూవీస్, స్వప్న సినిమాస్ సినిమాతో తెలుగులోకి రావడం అదృష్టంగా భావిస్తున్నా. లాంగ్వేజ్ అనేది బిగ్గెస్ట్ ఛాలెంజ్. ఒక భాష తెలిస్తే అందులో మనం ఇంప్రవైజ్ చేయగలం. కానీ భాష తెలియకపోతే ఆ సౌకర్యం ఉండదు. నాకు తెలుగు స్పష్టంగా రాదు. డైరెక్టర్‌తోపాటు యూనిట్‌లో అందరూ ఎంతగానో సపోర్ట్ చేయడం వల్లే తెలుగులో డైలా గ్స్ అంత చక్కగా పలకగలిగాను. –తెలుగు సినిమాలో ప్రతీది చాలా గొప్పగా ఉంటుంది. ఇక్కడ చాలా పెద్ద కాన్వాస్‌లో సినిమాలు తీయడం నాకు చాలా నచ్చింది. 'గిరగిరా..' సాంగ్ నాకు, మా ఫ్రెండ్స్‌కూ చాలా ఇష్టం. ఈ పాట షూటింగ్ కూడా చాలా ఎంజాయ్ చేశాం. రోషన్ నుంచి కొన్ని డాన్సింగ్ మెలకువలు నేర్చుకున్నా. ఆయన స్వీటెస్ట్ కోస్టార్. ఈ కథ విన్నప్పుడు నాకు చాలా ఎమోషనల్‌గా అనిపించింది. ప్రేక్షకురాలిగా ఇలాంటి సినిమాలు చూడటం చాలా ఇష్టం. ఈ కథ, చంద్రకళ పాత్ర ప్రేక్షకుల మనసులో నిలిచిపోతుంది. నేను మోహన్‌లాల్‌కి పెద్ద ఫ్యాన్. కెరీర్ ఆరంభంలో ఆయనతో కలిసి నటించే అవకాశం రావడం చాలా గొప్ప అదృష్టం. ఆయనతో నటించడం ఒక లైఫ్ టైమ్ మెమరీ. 'రేఖా చిత్రం' వెరీ మెమొరబుల్. ఆ సినిమా టైమ్‌లో మమ్ముట్టితో ఆటోగ్రాఫ్ తీసుకోవడం ఫ్యాన్ గర్ల్ మూమెంట్. నాకు వింటేజ్ పీరియడ్ సినిమాలు చేయడం చాలా ఇష్టం. ఎందుకంటే మనం రియల్ లైఫ్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయలేని ఎలిమెంట్స్ అనుభవించవచ్చు. అప్పటి కాస్ట్యూమ్స్ వేసుకోవచ్చు. హైదరాబాద్ ఫుడ్ చాలా స్పైసీ. ఇక్కడ బిర్యాని అంటే నాకు చాలా ఇష్టం. తెలుగులో అల్లు అర్జున్ చాలా ఇష్టం. మా సినిమా ట్రైలర్‌ను రామ్‌చరణ్ లాంచ్ చేస్తుండటం చాలా ఆనందంగా ఉంది. ఆయన 'మగధీర' సినిమా ఎన్నిసార్లు చూశానో లెక్కే లేదు. నేను తెలుగులో కొత్తగా చేస్తున్న సినిమాలంటే.. ప్రస్తుతానికి '–ఇట్లు మీ అర్జున' చేస్తున్నా. 'ఛాంపియన్' కంటే ముందే సైన్ చేసిన చిత్రమిది.





# ఈసారి రెబల్ సంక్రాంతే!

స్టార్ హీరో ప్రభాస్, డైరెక్టర్ మారుతి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'రాజాసాబ్'. హారర్ కామెడీ జానర్‌లో ఈ సినిమాకు టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మాతలు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా వచ్చే జనవరి 9న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా నుంచి సెకండ్ సింగిల్ 'సహన సహన..' రిలీజ్ చేశారు.హైదరాబాద్‌లో జరిగిన ఈ సాంగ్ లాంఛ్ ఈవెంట్‌లో హీరోయిన్లు నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ మాట్లాడుతూ.. 'మా మీద, మా సినిమా మీద చూపిస్తున్న ప్రేమ చూస్తుంటే మాటలు రావడం లేద'ని అన్నారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. "రాజాసాబ్ కంటెంట్‌కు ప్రేక్షకుల దగ్గర నుంచి వస్తున్న మాస్ రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. ప్రభాస్ ఎప్పుడూ ఫ్యాన్స్‌ను అలరించేందుకు చాలా కష్టపడతారు. ఈ సంక్రాంతి రాజాసాబ్‌తో రెబల్ సంక్రాంతి అవుతుంది. సిద్ధంగా ఉండండి" అన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. "రాజాసాబ్' రిలీజ్ డేట్‌ను త్వరలో అనౌన్స్ చేస్తాం. హైదరాబాద్‌లోని పబ్లిక్ గ్రౌండ్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించబోతున్నాం. ప్రభాస్ మూవీ రేంజ్‌ను రాజాసాబ్‌తో చూడబోతున్నారు. అభిమానులు కోరుకున్నట్లే జనవరి 8న ప్రీమియర్స్‌లో కలుద్దాం" అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ.. "రాజాసాబ్' సాంగ్స్ సూపర్బ్‌గా వచ్చాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్‌కు హ్యూజ్ రెస్పాన్స్ ఇచ్చారు. ఇప్పుడు ఈ బ్యూటిఫుల్ మెలోడీ సాంగ్ 'సహన సహన' ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. ఇంకా రెండు సాంగ్స్ కూడా అదిరిపోతాయి. ముగ్గురు హీరోయిన్స్ కాంబినేషన్‌లో ప్రభాస్ చేసిన సాంగ్, ఆయన డ్యాన్సులు అదిరిపోతాయి" అన్నారు.

# హీరోయిన్స్ అందంగా కనిపించాలనేం లేదు



నరేశ్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా 'గుర్రం పాపిరెడ్డి'. వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ నిర్మిస్తున్నారు. దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్న ఈ చిత్రం ఈ నెల 19న థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ సందర్భంగా సినిమా హైలైట్స్ తెలిపింది కథానాయకి ఫరియా. 'గుర్రం పాపిరెడ్డి'లో నేను సౌధామిని అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నా. సౌధామిని ఓ నర్స్. డాక్టర్ చదువుకోవాలనుకుంటుంది. గుర్రం పాపిరెడ్డి పరిచయమై తన కథంతా మార్చేస్తాడు. తెలివైనవారు, తెలివి తక్కువవారి మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా. ఈ సినిమాలో వైవిధ్యమైన గెటప్స్‌లో కనిపిస్తా. యాక్టర్స్‌కు ఇలా విభిన్నమైన మేకోవర్స్‌లో కనిపించే అవకాశం తక్కువసార్లు వస్తుంది. 'జాతిరత్నాలు' చిట్టితో సౌధామినిని పోల్చలేం. చిట్టి అమాయకురాలు, సౌధామిని ఇంటెలిజెంట్‌గా ఉంటుంది. వరుసగా ఎంటర్‌టైనింగ్ మూవీస్‌లోనే నటించే అవకాశాలు వస్తున్నాయి. ఈ జానర్ సినిమాలంటే నాకు ఇష్టం. అందుకే వాటిని రిజెక్ట్ చేయడం లేదు. నాకు ఇంటెన్స్ క్యారెక్టర్స్ కూడా చేయాలనుంది. 'భగవంతుడు'లో బలమైన పాత్ర పోషిస్తున్నా. విలేజ్ గర్ల్‌గా డిఫరెంట్‌గా కనిపిస్తా. ఆ సినిమా షూటింగ్ ప్రస్తుతం హోల్డ్‌లో ఉంది. అన్ని రకాల జానర్స్ మూవీస్ చేయాలనే కోరిక ఉంది. యాక్షన్ హీరోయిన్, సీరియల్ కిల్లర్.. వంటి డార్క్ మూవీస్ చేయాలని ఉంది. హీరోయిన్స్ అంటే అందంగా కనిపించాలనేం లేదు. యాక్షన్ మూవీస్ కూడా బాగుంటాయి. 'జాతిరత్నాలు' తర్వాత అలాంటి ఇంపాక్ట్ ఉండే రోల్స్ రాలేదనే రిగ్రెట్ లేదు. ఒక సినిమా చేశాక ఆ ప్రాజెక్ట్ నుంచి వెంటనే డిటాచ్ అవుతుంటా. అలా మర్చిపోవడం నా అదృష్టమని భావిస్తా. 'మత్తు వదలరా 3' సినిమా సన్నాహాల్లో ఉంది. మరికొన్ని ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. తమిళంలో సందీప్ కిషన్‌తో ఓ సినిమా చేస్తున్నా. అది వచ్చే ఏడాది రిలీజ్ అవుతుంది. 'గాయపడ్డ సింహం' అనే చిత్రంలో ముఖ్యమైన పాత్ర చేస్తున్నా. ఆ మూవీ స్క్రిప్ట్ చాలా బాగుంటుంది. నాకు భవిష్యత్తులో డైరెక్షన్ చేయాలనే ఆలోచన ఉంది. కాబట్టి ఈ సినిమా సెట్‌లో టైమ్ దొరికినప్పుడు కొత్త కాన్సెప్ట్స్ స్క్రిప్ట్స్, క్యారెక్టర్స్ ఆలోచించేదాన్ని. నరేశ్ అగస్త్య కూడా రైటర్ కాబట్టి అతనూ నా స్క్రిప్ట్స్ తయారీలో సపోర్ట్ చేసేవాడు.

Owner, Editor & Published by: Mahammed khaja fasihuddin published at h no Amjad doula bagh Kala pathar Hyderabad and printed at daira eletric press Raheem complex c hazar hyderabad, Telangana, Rni no aptel/2011/40249, editor Mohammed Khaja fasuddin, email:royalpost @gmail.com, Mobile no: 9014568060